జాతీయ తెలుగు దినపత్రిక

NIZAMABAD EDITION

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967



నిజామాబాద్ | ఆదివారం 9 ఆగస్టు 2026 | సంపుటి : 16 | సంచిక : 188 | పేజీలు : 8 | వెల : 1/- | RNI No. TELTEL/2010/35558

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.24 చంద్రోదయం: 1.46 । చంద్రాస్తమయం: 2.20 తిథి: బహుళ దశమి ఉ. 11.13 వరకు, తదుపరి ఏకాదశి నక్షత్రం: రోహిణి మ. 3.18 వరకు, తదుపరి మృగశిర యోగం: ధృవం ఉ. 8.23 వరకు, తదుపరి వ్యాఘాతం తె. 5.20 వరకు, తదుపరి హర్షణం కరణం: భద్ర ఉ. 11.13 వరకు, తదుపరి బవ రా. 10.00 వరకు, తదుపరి బాలువ

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


# రోడ్డు అధ్వానంగా.. అంబులెన్స్ రాక





## వృద్ధాశ్రమంలోని మహిళా వృద్ధురాలిని భుజాలపై మోసుకెళ్లిన సిబ్బంది

## కామారెడ్డి 15వ వార్డులో దయనీయ పరిస్థితి -- రోడ్డు బాగు చేయాలని స్థానికుల డిమాండ్

**కామారెడ్డి, టౌన్ ఆగస్టు 08 (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని 15వ వార్డులో రోడ్డు అధ్వానంగా ఉండటంతో అత్యవసర సమయంలో అంబులెన్స్ సైతం లోపలికి రాలేని దుస్థితి నెలకొంది. దీంతో వృద్ధాశ్రమంలో ఉంటున్న ఓ మహిళా వృద్ధురాలిని చికిత్స కోసం ఆస్పత్రికి తరలించేందుకు వృద్ధాశ్రమ సిబ్బంది ఆమెను భుజాలపై మోసుకెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వృద్ధాశ్రమంలో ఉంటున్న మహిళా వృద్ధురాలికి అనారోగ్య పరిస్థితి ఏర్పడటంతో ఆస్పత్రికి తరలించేందుకు అంబులెన్స్‌ను పిలిపించారు. అయితే వార్డులోని రహదారి సరిగా లేకపోవడంతో అంబులెన్స్ వృద్ధాశ్రమం వద్దకు చేరుకోలేకపోయినట్లు స్థానికులు తెలిపారు. దీంతో చేసేదేమీ లేక వృద్ధాశ్రమ సిబ్బంది వృద్ధురాలిని భుజాలపై మోసుకుంటూ రోడ్డుపైకి తీసుకువచ్చి అక్కడి నుంచి ఆస్పత్రికి తరలించాల్సి వచ్చింది. రోడ్డు సౌకర్యం సరిగా లేకపోవడం వల్ల వృద్ధులు, మహిళలు, చిన్నారులు, అనారోగ్యంతో - మిగతా2లో

# బోధన్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డి.ఐ.జి భాస్కరన్




**ప్రజా జ్యోతి ప్రేస్ రిపోర్టర్ మోహన్**
**బోధన్ ఆగస్టు 8**

బోధన్ పోలీస్ స్టేషన్‌ను ఆర్. భాస్కరన్, ఐ.పి.యస్., , డి.ఐ.జి , భాస్కరన్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్‌కు చేరుకున్న డి.ఐ.జి గారికి పోలీస్ అధికారులు , సిబ్బంది గౌరవ వందనం అందించగా , ఆయన వందనాన్ని స్వీకరించి అనంతరం స్టేషన్‌లోని వివిధ విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు. మొదటగా స్టేషన్‌లో సిబ్బందికి అందుబాటులో ఉన్న భద్రతా పరికరాలు , ఆయుధాల నిర్వహణ , రికార్డుల సంరక్షణ తదితర అంశాలను పరిశీలించి వాటి నిర్వహణపై అధికారులకు సూచనలు చేశారు. అనంతరం రిసెప్షన్ సెంటర్‌ను సందర్శించి అక్కడ నిర్వహిస్తున్న రిజిస్టర్లు , ఫిర్యాదుల - మిగతా3లో



# ప్రధాన రహదారిపై గుంతలు.... వాహనదారులు అవస్థలు

**ఎల్లారెడ్డి, ఆగస్టు 08 (ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డి మండల పరిధిలోని అడవిలింగల్ బిడ్జి, వెంకటారం నగర్,లక్ష్మాపూర్ కొట్టాల గ్రామం వద్ద కామారెడ్డి – ఎల్లారెడ్డి ప్రధాన రహదారిపై ఏర్పడిన పెద్ద గుంతలతో వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. గత సంవత్సరంలో కురిసిన భారీ వర్షాలకు ఈ ప్రాంతం లో రోడ్డు కొట్టుకుపోయింది. దీంతో ఆర్ - మిగతా3లో






# సింగూర్ నీటిని తాగునీటి అవసరాలకే వినియోగించాలి

## వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంచాలి : జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 08 (ప్రజా జ్యోతి)**

సింగూర్ జలాశయంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటిని తాగునీటి అవసరాలకే వినియోగిస్తూ, రానున్న వర్షాలను సద్వినియోగం చేసుకునేలా ముందస్తు చర్యలు చేపట్టాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రధాన సమావేశ మందిరంలో శనివారం నిజామాబాద్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధ్యక్షతన నిర్వహించిన జిల్లా నీటి పారుదల సలహా మండలి సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ వర్చువల్ విధానం ద్వారా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, సింగూర్ జలాశయంలో ప్రస్తుతం 4.140 టీఎంసీల నీరు నిల్వ ఉందని, జలాశయానికి మరమ్మతులు చేపడుతున్నందున పూర్తి సామర్థ్యం మేరకు నీటిని నిల్వ చేయలేని పరిస్థితి ఉందని తెలిపారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటిని ప్రధానంగా తాగునీటి అవసరాలకు వినియోగించాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న నీటి నిల్వ సుమారు 60 నుంచి 90 రోజుల వరకు తాగునీటి అవసరాలను తీర్చగలదని తెలిపారు. రానున్న రోజుల్లో - మిగతా4లో



## సంక్షేమ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ పిలుపు



**బాల్కొండ,( ప్రజాజ్యోతి) ఆగస్టు08** బాల్కొండ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సట్ల ప్రవీణ్ గారి అధ్యక్షతన పాత్రికేయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల ప్రజలకు ముఖ్యమైన విజ్ఞప్తి చేయడం జరిగింది. ఇందిరమ్మ ఇళ్లు,కొత్తగా మంజూరు కానున్న అన్ని రకాల పింఛన్లు,గృహజ్యోతి తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరూ కొత్తగా దరఖాస్తులు చేసుకోవాలని ప్రజలకు సూచించడం జరిగింది. అర్హత ఉన్న ఏ ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాల నుంచి దూరం కాకుండా చూడాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలపై ఉందని ఈ సందర్భంగా తెలిపారు. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులకు దగ్గరుండి దరఖాస్తులు నింపించడంతో పాటు, అవసరమైన పత్రాలు సక్రమంగా సమర్పించేలా సహకరించాలని సూచించారు. బాల్కొండ మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ దరఖాస్తుల ప్రక్రియను వేగవంతం చేసి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనం అందేలా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను పరిష్కరించేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరంతరం కృషి చేస్తారని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## ఆర్ఎస్ఎస్ శతబ్ది ఉత్సవాలు యువశక్తి సంగమం

**బాల్కొండ, (ప్రజాజ్యోతి) ఆగస్టు08** బాల్కొండ మండల కేందంలో వి కన్వెన్షన్ హల్ లో యువ శక్తి సంగమం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా (వ్యవసాయ విస్తరణ అధికారి)సాయిరామ్ రాజ్ ముఖ్య వక్తగా ఆర్ఎస్ఎస్ విభాగ్ కళాశాల విద్యార్థి ప్రముఖ్ ఉల్లెంగ ముత్యం మాట్లాడుతూ ప్రపంచములో ఏదేశంలో లేని యువత అత్యధికంగా భారత దేశంలో ఉన్నారన్నారు. యువత ఇదేశం కోసం పనిచేయాలని. జాతీయ భావాన్ని పెంపొందించుకోవాలన్నారు. రానున్న రోజులు ఈదేశం యువతదే దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉందన్నారు. ఈ దేశానికి యువతే బలం బలహీనత, యువత వెళ్ళు మార్గంలో దేశ భవిత ఆధారపడి ఉందన్నారు. ఈ కార్యక్రమం లో బాల్కొండ, ముప్కాల్, మెండోరా ఖండల నుండి యువకులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.




## కేజీబీవీ ముప్కాల్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహణ



**ముప్కాల్, (ప్రజాజ్యోతి) ఆగస్టు08** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పి హెచ్ సి పోచంపాడ్ ఆధ్వర్యంలో కేజీబీవీ ముప్కాల్ పాఠశాలలో డా. మద్దుల రాకేష్, వైద్యాధికారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులను ఆరోగ్యపరంగా పరీక్షించి జ్వరం,జలుబు, చర్మవ్యాధులు,రక్తహీనత (అనీమియా) వంటి ఆరోగ్య సమస్యలను గుర్తించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. అలాగే రక్తహీనత నివారణకు సమతుల్య పోషకాహారం, ఆకుకూరలు,పప్పుధాన్యాలు, ఐరన్ అధికంగా ఉండే ఆహార పదార్థాల వినియోగంపై అవగాహన కల్పించారు. అదే విధంగా ప్రస్తుత వర్షాకాలంలో వ్యాపించే సీజనల్ వ్యాధుల నివారణ, వ్యక్తిగత పరిశుభ్రత,చేతులు సక్రమంగా కడుక్కోవడం (హ్యాండ్ వాష్ టెక్నిక్) యొక్క ప్రాముఖ్యతపై విద్యార్థినులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ శ్రీమతి వినోద,హెల్త్ ఎడ్యుకేటర్ వేణుగోపాల్,ఏఎన్ఎంలు భూదేవి,మమత,ఆశా కార్యకర్త శ్రీమతి లక్ష్మి పాల్గొన్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ,రక్తహీనత నివారణ మరియు సీజనల్ వ్యాధుల నియంత్రణకు ఇలాంటి ఆరోగ్య శిబిరాలు ఎంతో ఉపయోగకరమని డా. మద్దుల రాకేష్ తెలిపారు.

## ఏఐడీఎన్ టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా జాదవ్ శరత్ .

**నవీపేట్:(ప్రజా జ్యోతి)** ఆల్ ఇండియా డీనోటిఫైడ్ ట్రైబ్స్ అండ్ డెవలప్మెంట్ బోర్డ్ కౌన్సిల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా జాదవ్ శరత్ ను శనివారం ఎన్నుకున్నారు. హైదరాబాదులో జరిగిన కార్యక్రమంలో ఆలిండియా డినేటిఫైడ్ కౌన్సిల్ బోర్డు జాతీయ అధ్యక్షులు బికు రామ్ ఇదాతే, ప్రధాన కార్యదర్శి అనిల్ పహాడ్ ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు స్వర్ణ కుమార్, ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి చిరంజీవి ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ ఎన్నుకోగా ఉపాధ్యక్షులుగా జాదవ్ శరత్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జాదవ్ శరత్ మాట్లాడుతూ రాష్ట్రంలో అణగారిన సంచార జాతుల అభివృద్ధి, సంక్షేమం కోసం కృషి చేసే అవకాశం ఇచ్చిన జాతీయ, రాష్ట్ర కమిటీలకు ధన్యవాదాలు తెలిపారు.



## మత్స్యకారుల వలకు చిక్కిన భారీ తాబేలు

**బాల్కొండ,(ప్రజా జ్యోతి) ఆగస్టు08** శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు వరద కాలువ పరిధిలో యధావిధిగా చేపల వేటకు వెళ్లిన మత్స్యకారులకు భారీ శరీరం ఉన్న తాబేలు దాదాపు 20 కిలోల తాబేలు వలకు చిక్కడంతో మత్స్యకారులు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించిన వెంటనే అటవీ శాఖ సిబ్బందికి అప్పగించారు.



## మద్యం మత్తులో భార్యతో గొడవ.





**నవీపేట్: (ప్రజా జ్యోతి):** మండలంలోని మొకన్ పల్లి గ్రామంలో శనివారం తన సొంత ఇంటికి నిప్పు పెట్టినట్లు స్థానిక ఎస్సై సతీష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఘటన వివరాలు తెలియజేస్తూ గ్రామానికి చెందిన అల్లం సురేష్ శుక్రవారం రాత్రి మద్యం సేవించి తన భార్యను విపరీతంగా కొత్తగా ఆమె తన బట్టలు సర్దుకొని ఇంట్లో నుంచి వెళ్లిపోవడం జరిగిందని తదనంతరం నేటి ఉదయం సుమారు తొమ్మిది గంటల సమయంలో తన ఇంట్లోని బట్టలకు మరియు ఇతర వస్తువులకు నిప్పంటించడంతో మంటలు చెల్లరేగి తన చిన్నాన కుమారుడైన అల్లం సాయిబాబా ఇంటికి కూడా మంటలు వ్యాప్తి చెందాయి. సమాచారం అందగానే ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలు అదుపులోకి తీసుకొచ్చారు ఈ ఘటనలో అల్లం సాయిబాబా ఇంట్లోని వస్తువులు అగ్నికి ఆహుతి కాక సుమారు లక్ష వరకు ఆస్తినష్టం జరిగినట్లు ఎస్సై సతీష్ తెలిపారు. అల్లం సాయిబాబా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగిందని ఆయన తెలిపారు.

## కొత్తపల్లి పాఠశాల విద్యార్థులకు ఎన్నారై దంపతుల భారీ సహాయం.



**ముప్కాల్, ( ప్రజాజోతి ), ఆగస్టు 8** ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల కొత్తపల్లి అండ్ ఎస్సీ కాలనీలో విద్యార్థులకు ప్రముఖ ఎన్నారై శంబరిరాజేష్ – సప్నా రెడ్డి దంపతులు మానవతా సహాయం అందించారు. తమ సొంత ఖర్చులతో రూ. 40 వేలతో పాఠశాలలోని 120 మంది విద్యార్థులకు టై, బెల్ట్, బూట్లు, సాక్సులు పంపిణీ చేశారు. పిల్లలు బడికి క్రమశిక్షణతో, శుభ్రంగా రావాలనే ఉద్దేశంతో ఈ సహాయం చేసినట్లు వారు తెలిపారు. పిల్లల ముఖాల్లో ఆనందం చూసి తాము ఎంతో సంతోషించామని అన్నారు. పాఠశాల తరఫున ప్రత్యేక అభినందనలు విద్యార్థులకు ఇలా సహాయం చేసిన ఎన్నారై దంపతులకు పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నిశాంత్ , ఉపసర్పంచ్ సురేష్ గౌడ్, వీడీసీ సభ్యులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రధానోపాధ్యాయులు అనికేశి రఘు, ఉపాధ్యాయులు శ్రీనివాస్, సాయిలు, ధనుంజయ్, ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ స్వప్న, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి.

### పీఆర్టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడు మోహన్‌రెడ్డి

**ఎడపల్లి, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి):** ఉపాధ్యాయులకు రావాల్సిన 37 నెలల పీఆర్సీ బకాయిలు, 7 నెలల డీఏ బకాయిలను తెలంగాణ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని, లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని పీఆర్టీయూ టీఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు మోహన్‌రెడ్డి హెచ్చరించారు. శనివారం ఎడపల్లి మండలం జానకంపేట గ్రామంలో పీఆర్టీయూ టీఎస్ ఎడపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడపల్లి మండల పీఆర్టీయూ టీఎస్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా చెల్లేడి సాయిరెడ్డి, జనరల్ సెక్రటరీగా బాలేష్, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్లుగా రామారావు, కిరణ్‌కుమార్, అర్చన, మాలతి, సెక్రటరీలుగా మహేశ్, ఖయ్యూం పాషా, అనీషా బేగం, నీలకుమారి ఎన్నికైనట్లు జిల్లా అధ్యక్షుడు మోహన్‌రెడ్డి తెలిపారు. నూతన కమిటీకి అభినందనలు తెలిపిన మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పీఆర్టీయూ టీఎస్ నిరంతరం పోరాడుతుందని అన్నారు. పీఆర్సీ ప్రకటన, పాత పెన్షన్ విధానం అమలు, సీపీఎస్ రద్దు తదితర ప్రధాన డిమాండ్లపై రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సెప్టెంబర్ 1న ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వం ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, ముఖ్యంగా 37 నెలల పీఆర్సీ, 7 నెలల డీఏ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షుడు చెల్లేడి సాయిరెడ్డి మాట్లాడుతూ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు సహకరించిన జిల్లా కార్యవర్గానికి, మండల ప్రాథమిక సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వాటిని జిల్లా కమిటీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు తమవంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గంగోని కిషన్, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పెంట జలేందర్, వారితో పాటు వివిధ మండలాల పీఆర్టీయూ టీఎస్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## గంగారం తండాలో విద్యుత్ సరఫరా సమస్యలు -- లైన్‌మెన్ తీరుపై గ్రామస్తుల ఆగ్రహం





**ఇందల్వాయి( ప్రజా జ్యోతి) ఆగస్టు 8** ఇందల్వాయి మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా సమస్యలు తరచూ తలెత్తుతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా గంగారం తండా బస్టాండ్ ప్రాంతంలో విద్యుత్ అంతరాయం ఏర్పడితే కనీసం ఆరు గంటల వరకు సమస్య పరిష్కారం కాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు వాపోతున్నారు. విద్యుత్ సమస్యపై సంబంధిత లైన్‌మెన్‌కు, పై అధికారులకు ఫోన్ చేసి సమాచారం అందించినప్పటికీ స్పందన సరిగా ఉండడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గంగారం తండాకు చెందిన లైన్‌మెన్ శ్రీనివాస్ సమస్యపై ఫోన్ చేసిన సమయంలో అసభ్యకరంగా మాట్లాడుతున్నారని, "ఏమన్నా చేసుకో" అంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని కొందరు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. విద్యుత్ సరఫరా నిలిచిపోయిన సమయంలో విద్యార్థులు, వ్యాపారులు, వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు చెబుతున్నారు. రాత్రి వేళల్లో విద్యుత్ లేకపోవడంతో బస్టాండ్ ప్రాంతంలో భద్రతాపరమైన సమస్యలు కూడా ఎదురయ్యే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ అంతరాయాలపై వెంటనే స్పందించేలా చర్యలు తీసుకోవడంతో పాటు, ప్రజలతో బాధ్యతాయుతంగా వ్యవహరించేలా సంబంధిత సిబ్బందికి అధికారులు సూచనలు ఇవ్వాలని గ్రామస్తులు కోరుతున్నారు. గంగారం తండాతో పాటు ఇందల్వాయి మండలంలోని ఇతర గ్రామాల్లోనూ విద్యుత్ సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ విషయంపై సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను అర్హులందరికీ అందిస్తాం.



**ముప్కాల్, ( ప్రజాజోతి ) ఆగస్టు 8** కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను మండలంలోని ప్రతి గ్రామంలో అర్హులందరికీ అందించేందుకు కృషి చేస్తామని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. ముప్కాల్ మండల కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో నాయకులు మాట్లాడారు. మొదటి విడత వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు, చేనేత, గీత కార్మికులు, డయాలసిస్ రోగులు వంటి వారు సరైన పత్రాలతో గ్రామపంచాయతీ లేదా ముప్కాల్ ఎంపీడీవో ఆఫీస్ లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పెన్షన్ వచ్చేలా పార్టీ కృషి చేస్తుందన్నారు. రెండవ విడత
వృద్ధాప్య పెన్షన్, బీడీ కార్మికుల పెన్షన్ ఇచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.
ఇతర పథకాలు
అర్హత ఉన్న రేషన్ కార్డుదారులందరికీ స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ
ఇందిరమ్మ ఇల్లు ఇంకా రాని అర్హులు స్థానిక కాంగ్రెస్, మండల కాంగ్రెస్ నాయకత్వాన్ని, గ్రామ కార్యదర్శి గారిని లేదా ఇందిరమ్మ కమిటీ సభ్యులను కలిసి దరఖాస్తు ఇవ్వాలి
కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే ప్రతి ఒక్క పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరికి అందించే విధంగా చర్యలు తీసుకుంటామని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సి హెచ్ సి లో స్పెషలిస్ట్ హెల్త్ మేళా ను పరిశీలించిన డీఎంహెచ్ఓ డా.రాజశ్రీ

**బాల్కొండ,(ప్రజాజ్యోతి) ఆగస్టు08** బాల్కొండ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సి హెఛ్ సి లో నిర్వహించిన స్పెషలిస్ట్ హెల్త్ మేళాను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. రాజశ్రీ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా హెల్త్ మేళాలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలను వైద్యులు మరియు సిబ్బంది నిర్వహిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా గర్భిణులకు బీపీ పరీక్ష, హిమోగ్లోబిన్ పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. గర్భిణులు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా ప్రోత్సహించాలని వైద్యులు,సిబ్బందికి సూచించారు. అలాగే గర్భిణులతో స్వయంగా మాట్లాడి పౌష్టికాహారం తీసుకోవాలని, ప్రతి నెలా క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డా. రవీందర్, డా.ప్రణవ,డా.పల్లవి, డా. వినిషా,స్త్రీ వైద్య నిపుణులు మరియు చిన్నపిల్లల వైద్య నిపుణులు డా. దయానంద్ రెడ్డి,సబ్ యూనిట్ అధికారి సాయి మరియు ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బొలెరో వాహనం బోల్తా



**ఎడపల్లి, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి):** అరటి పండ్ల లోడుతో మహారాష్ట్ర నుంచి నిజామాబాద్ వైపు వెళ్తున్న బొలెరో వాహనం అదుపుతప్పి బోల్తా పడిన ఘటన శనివారం సాయంత్రం జానకంపేట్ శివారులో చోటుచేసుకుంది. అతివేగంగా వెళ్తున్న వాహనం మూలమలుపు వద్ద అదుపుతప్పడంతో రోడ్డుపై పల్టీలు కొట్టి బోల్తా పడినట్లు సమాచారం. ప్రమాద సమయంలో రోడ్డుపై ఇతర వాహనాలు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. వాహనంలో ఉన్న అరటి పండ్లు రోడ్డుపై చెల్లాచెదురుగా పడిపోయాయి. ప్రమాదంలో వాహనం దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# విజయ్ గౌడ్ కుటుంబానికి కాంగ్రెస్ నేతల పరామర్శ



**ఎడపల్లి, ఆగస్టు 8(ప్రజాజ్యోతి):** ఎడపల్లి మండలం జానకంపేట్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు తాళ్ల విజయ్ గౌడ్ తండ్రి లక్ష్మీనారాయణ గౌడ్ ఇటీవల మృతి చెందడంతో శనివారం కాంగ్రెస్ నాయకులు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హమ్దాన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి విజయ్ గౌడ్ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా తాహెర్ బిన్ హమ్దాన్ మాట్లాడుతూ ప్రముఖ కవి, సాహితీవేత్తగా గుర్తింపు పొందిన లక్ష్మీనారాయణ గౌడ్ మృతి కుటుంబానికి తీరని లోటని అన్నారు. దుఃఖ సమయంలో విజయ్ గౌడ్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గంగాధర్, తాహెర్ తదితరులు పాల్గొన్నారు.

# 16న బోధన్‌లో హిందూ యువశక్తి సమ్మేళనం




**బోధన్ ఆర్ సి ఆగస్టు 8(ప్రజాజ్యోతి):** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా బోధన్ నగరంలో ఈ నెల 16న హిందూ యువశక్తి సమ్మేళనం నిర్వహించనున్నట్లు సమితి సభ్యులు తెలిపారు. ఉదయం 10 గంటలకు బోధన్‌లోని మహాలక్ష్మి మందిరంలో ఈ సమ్మేళనం జరగనుంది. బోధన్ నగర ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వివిధ క్షేత్ర కార్యకర్తల సమక్షంలో సమ్మేళనానికి సంబంధించిన ప్రచార ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సమితి సభ్యులు మాట్లాడుతూ హిందూ యువతలో ఐక్యత, సామాజిక చైతన్యం పెంపొందించే ఉద్దేశంతో సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బోధన్ నగరంలోని హిందూ యువకులు, పెద్దలు సమ్మేళనానికి అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని హిందూ యువశక్తి సమ్మేళనం సమితి సభ్యులు కోరారు.

# శ్రీ చక్రేశ్వర శివ మందిరంలో శ్రావణమాస ప్రత్యేక పూజలు..

**ప్రజా జ్యోతి బోధన్ ఆగస్టు 8..** బోధన్ పట్టణంలో తేదీ: 13 .8.2026 నుండి తేదీ: 12 .9. 2026 వరకు నెల రోజులపాటు జరిగే శ్రవణ మాస ప్రత్యేక పూజల కరపత్రాన్ని అభివృద్ధి కమిటీలు సభ్యులు ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి రాములు, అర్చకులు గణేష్ శర్మ, బిందు శివకుమార్, అభివృద్ధి కమిటీ సభ్యులు అంగటి లక్ష్మణరావు పటేల్, ఆర్గొండ శంకర్, జక్కం వీరప్ప, ఈరపురం మౌనిక పోశెట్టి, సిబ్బంది సుధాకర్ భక్తులు పాల్గొన్నారు.





# బోధన్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డి.ఐ.జి భాస్కరన్..

-మొదటిపేజీ తరువాయి

నమోదు విధానం , ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుని గౌరవంతో స్వాగతించి , వారి సమస్యలను ఓర్పుతో విని వెంటనే స్పందించే విధంగా సిబ్బంది వ్యవహరించాలని సూచించారు. తదుపరి పోలీస్ స్టేషన్‌లో నిర్వహిస్తున్న అన్ని రకాల రికార్డులను పరిశీలించిన డి.ఐ.జి , కేసుల నమోదు , పెండింగ్ కేసుల దర్యాప్తు , బీట్ డ్యూటీ వ్యవస్థ , రౌడీషీటర్లు మరియు నేర చరిత్ర కలిగిన వ్యక్తులపై పర్యవేక్షణ వంటి అంశాలను సమగ్రంగా తనిఖీ చేశారు. కేసుల దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే స్టేషన్‌లో అమలవుతున్న “5 ఎస్ విధానం” అమలు తీరును సమీక్షించి , ప్రజలకు స్నేహపూర్వక పోలీసింగ్ అందించడంలో ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. మహిళలు , వృద్ధులు , అత్యవసర సహాయం కోసం వచ్చే ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకొని స్పందించాలని తెలిపారు. స్టేషన్ పరిసరాల పరిశుభ్రత , రికార్డుల డిజిటల్ నిర్వహణ , సిబ్బంది హాజరు , డ్యూటీ విధానాలు తదితర అంశాలపై కూడా డి.ఐ.జి ఆరా తీశారు. ప్రజల్లో పోలీస్ శాఖపై విశ్వాసం పెరిగేలా క్రమశిక్షణతో , పారదర్శకంగా సేవలు అందించాలని సూచించారు. ప్రధానంగా అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల చేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని , ప్రతి కేసులో నాణ్యమైన , ఇన్వెస్టిగేషన్ చేయాలని సబ్ ఇన్స్పెక్టర్ కు సూచనలు చేశారు. ఈ పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ నేరాల జరుగుతున్నాయని, సైబర్ క్రైమ్స్ గురించి వివిధ పాఠశాలలు , కళాశాలలో మరియు సోషల్ మీడియా ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రాంతాలలో గల విలేజ్ పోలీస్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తూ ప్రజలతో మమేకమై ఆ ప్రాంతాలలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేసి , అట్టి ప్రాంతాలలో ఉన్నటువంటి సమాచారము తమపై స్థాయి అధికారులకు



ఎల్లప్పుడూ చేరవేయాలి అన్నారు. బోధన్ పోలీస్ స్టేషన్ సరిహద్దులో మహారాష్ట్ర వునందున అన్నీ ప్రధాన రహదారులపై నిఘా పటిష్టపరిచాలని అన్నారు. ప్రతి రోజు ట్రాఫిక్ సమస్య అధిగమించడానికి ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ చేయాలని సూచించారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పలు సూచనలు చేశారు. సులభ మార్గంలో అధిక డబ్బులు సంపాధించాలనే అత్యాశతో యువత ఆన్లైన్ బెట్టింగ్స్ ఆన్లైన్ గేమ్స్ ఆడుతూ, సైబర్ మోసగాళ్ళ చేతిలో చిక్కి డబ్బులు కోల్పోతూ అప్పులు చేసి , చేసిన అప్పులను తీర్చలేక తనువును చాలిస్తున్నారని అన్నారు. గేమింగ్ యాప్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. డ్రగ్స్ నియంత్రణ కోసము యువతను ఎల్లప్పుడూ చైతన్యవంతులను చేయాలని మరియు అన్ని గ్రామాలలో డ్రగ్స్ వాడకం నిషేధము అని అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలియజేశారు. ప్రతీ కేసులో ఇన్వెస్టిగేషన్ నందు ప్రస్తుతం ఉన్నటువంటి టెక్నాలజీ పద్ధతులను ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ తనిఖీలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య, ఐపీయస్., , బోధన్ ఎసిపి శ్రీ పి. శ్రీనివాస్ , బోధన్ ఎస్హెచ్ఓ శ్రీ వెంకటనారాయణ , బోధన్ ట్రాఫిక్ ఎస్ఐ శ్రీ మహేష్ , బోధన్ టౌన్ ఎస్సై శ్రీ హబీబ్ ఖాన్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఫోర్జరీ ఎన్ఓసి లపై వెంటనే విచారణ జరిపించాలి

-- బై రాపూర్ రవీందర్ గౌడ్



**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 08 (ప్రజా జ్యోతి)** హైదరాబాద్,రంగారెడ్డి,మేడ్చల్ జిల్లాల డిఐఈఓల వారి ఇళ్లపై ఐటి,ఏసిబీ తనిఖీలు నిర్వహించాలి ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ డిమాండ్ చేశారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా రాష్ట్ర వ్యాప్తంగా 180 కళాశాలలు హైడ్రా కమిషనర్,ఫైర్ సెఫ్టి కమిషనర్ సంతకాలు ఫోర్జరీ చేసి అనుమతులు పొందిన ఆయా కళాశాలల గుర్తింపును వెంటనే రద్దు చేసి అన్ని కళాశాల యాజమాన్యలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో పలు ప్రైవేట్ ఇంటర్మీడియట్ కళాశాల ఫోర్జరీ ద్వారా నిరభ్యంతరధ్రువీకరణ పత్రాలు (ఎన్ఓసిల) పొందడమే కాకుండా ఇంటర్ విద్యావ్యవస్థ ప్రమాణాలు దిగజార్చాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కళాశాలల శనిటేషన్,ట్రాఫిక్ ఎన్ఓసిల పై కూడ విచారణ జరిపించాలని,రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జూనియర్ కళాశాలల అనుమతుల పత్రాలను ఇంటర్ విద్యాశాఖ అధికారులు వెంటనే పరిశీలించాలన్నారు.జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారుల అండదండలతోనే సంతకాల ఫోర్జరీ చేసి అనుమతులు పొందరని,హైదరాబాద్ రంగారెడ్డి మేడ్చల్ జిల్లాల డిఐఈఓ లపై విచారణ జరిపించాలని వారి ఇళ్లపై ఐటి ఏసీబీ తనిఖీలు నిర్వహించాలని,పోర్జరికి పాల్పడిన కళాశాలల గుర్తింపు రద్దుతో పాటు సంబంధిత యాజమాన్యలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి అక్రమలకు తావులేకుండా అన్ని కళాశాలల అనుమతులు ఎన్ఓసి లు గుర్తింపు పత్రాలను అధికారిక వెబ్సైట్ లో వివరాలు తెలుసుకునేల విద్యార్థులకు అందుబాటులో ఉంచాలన్నారు.వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రైవేట్ ఇంటర్మీడియట్ కళాశాలలు ఇంటర్ బోర్డ్ నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోని గుర్తింపు లేని కళాశాలలను సిజ్ చేయాలని డిమాండ్ చేశారు.

# డోంగ్లి ప్రజాజ్యోతి ఎఫెక్ట్..నీటి తొట్టికి మళ్లీ కొత్త రూపు




**డోంగ్లి ఆగస్టు 08 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా డోంగ్లి మండలం లింబూర్ గ్రామంలో పశు వుల నీటి తొట్టి నాచు,పాకురు తో అధ్వానంగా మారిందని గురువారం (ప్రజాజ్యోతి) దిన పత్రికలో ప్రచురితమైన కథనానికి అధికారులు శనివారం స్పందించారు.పంచాయతీ కార్యదర్శి శశిధర్ ఆదేశాలతో పంచాయతీ సిబ్బంది వెంటనే మురికి నీటిని తొలగించి,తొట్టిని పూర్తిగా శుభ్రం చేశారు.దీంతో పశువులకు స్వచ్ఛమైన తాగునీరు అందేలా చర్యలు చేపట్టారు...

# డోంగ్లి మండలంలో చేనులలో కళకళలాడుతున్న ఖరీఫ్ పంటలు...!



**డోంగ్లి ఆగస్టు 08 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా డోంగ్లి మండలంలోని పలు గ్రామాల్లో లింబూర్ చిన్న టాకీల్లి, పెద్ద టాక్లి, సిర్పూర్,ఖరీఫ్ సాగు పంటలు కళకళ లాడుతున్నాయి. సీజన్ ప్రారంభంలో వర్షాలు లేక ఆలస్యంగా పంటలు అలికిన రైతులు భారీ వర్షాలతో పంటలకు మేలు చేసిందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో ఎక్కువగా సోయాబిన్, కంది పంటలు సాగు చేస్తున్నారు. పెసర, మినుము, పత్తి పంట సాగు నామమాత్రంగా సాగులో ఉందని పేర్కొంటున్నారు. కాగా మంజీరా పరివాహక గ్రామాలలో వరి సాగు చేస్తున్నారు.

# కాలభైరవ సన్నిధిలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ

-- పి. శ్రీ పాల్ రెడ్డి



**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 8 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని కొలువై ఉన్న పవిత్రమైన పుణ్యక్షేత్రం దక్షిణ కాశీగా పిలవబడుతున్న కాలభైరవ స్వామి ఆలయానికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి శనివారం కాలభైరవ స్వామిని దర్శించుకోవడం జరిగింది. స్వామివారికి మొక్కులు చెల్లించుకుని అభిషేక కార్యక్రమాలను నిర్వహించారు. తదుపరి ఆలయ సిబ్బంది ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణ అధికారి ప్రభు రాంచంద్రం గుప్తా, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, అర్చకులు శ్రీనివాస్ శర్మ, వంశీ శర్మ, ఆలయ సిబ్బంది. ఆయా గ్రామాల సర్పంచులు బండి ప్రవీణ్, దోకి లచ్చయ్య, హనుమాయల నవీన్, తుమ్మల రమేష్, పి ఆర్ టి యు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన రహదారిపై గుంతలు... వాహనదారులు అవస్థలు



-మొదటిపేజీ తరువాయి



అండ్ బి అధికారులు తాత్కాలికంగా మట్టితో పూడ్చివేశారు. అయితే శాశ్వత మరమ్మతులు చేపట్టకపోవడంతో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ఆ ప్రాంతంలో మట్టి కొట్టుకుపోయి పెద్ద గుంతలుగా మారింది. దీంతో ఈ మార్గంలో ప్రయాణించే చిన్న, పెద్ద వాహనాలన్నీ గుంతలో పడి నానా అవస్థలు పడుతున్నాయి. ముఖ్యంగా రాత్రి సమయంలో గుంతలు సరిగా కనిపించకపోవడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్కూల్ బస్సులు, ఆర్టీసీ బస్సులు, లారీలు,ఆటోలు, ద్విచక్ర వాహనాలు రోజూ వేలాది వాహనాలు ఈ రహదారి గుండా కామారెడ్డి, ఎల్లారెడ్డి మధ్య వస్తుపోతుంటాయి. ప్రమాదాలు జరగక ముందే సంబంధిత అధికారులు స్పందించి గుంతను పూడ్చి, రహదారిని బాగు చేయాలని వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకుందాం





**క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఆగస్టు 10న జైల్ భరోను జయప్రదం చేయాలి**
**నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి**
**సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్**

**కామారెడ్డి, టౌన్ ఆగస్టు 8 ప్రజా జ్యోతి** ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించడంతో పాటు కార్మికులు, ఉద్యోగులు, రైతులు, వ్యవసాయ కార్మికుల హక్కులను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఆగస్టు 10న దేశవ్యాప్తంగా నిర్వహించనున్న జైల్ భరో నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సీఐటీయూ యూనియన్ కార్యాలయంలో శనివారం ఆగస్టు 10న నిర్వహించనున్న జైల్ భరో కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను సీఐటీయూ నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కులను పరిరక్షించే విధంగా చట్టాలను అమలు చేయాలని, కార్మికుల ప్రయోజనాలకు విరుద్ధంగా ఉండే విధానాలను ఉపసంహరించుకోవాలని కోరారు.

ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలి

దేశ ఆర్థిక వ్యవస్థకు, ప్రజల సంక్షేమానికి కీలకంగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. ముఖ్యంగా బ్యాంకులు, రైల్వేలు, పోస్టల్, టెలికం, సింగరేణి, విమానయాన రంగం తదితర ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు సంస్థలకు అప్పగించే విధానాలను నిలిపివేయాలని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను బలోపేతం చేయడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందేలా చూడాలని సూచించారు.

ప్రభుత్వ రంగ సంస్థలు కేవలం వ్యాపార సంస్థలు మాత్రమే కాదని, కోట్లాది మంది ప్రజలకు సేవలు అందించే కీలక వ్యవస్థలని ఆయన పేర్కొన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు.

**ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి**

ప్రజలందరికీ అందుబాటులో ఉండే విధంగా మెరుగైన వైద్య సేవలు కల్పించాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేసి, పేద మరియు మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మందులపై ప్రభుత్వాలు విధించిన పన్నులు, భారాలను తొలగించాలని డిమాండ్ చేశారు. కార్మికులు, ఉద్యోగులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, అంగన్వాడీ, ఆశా, మున్సిపల్, గ్రామపంచాయతీ, మధ్యాహ్న భోజన కార్మికులు తదితర వర్గాల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వాలు చొరవ చూపాలని చంద్రశేఖర్ అన్నారు.

**జైల్ భరోలో అన్ని వర్గాలూ పాల్గొనాలి**

క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశవ్యాప్తంగా ఆగస్టు 10న నిర్వహించనున్న జైల్ భరో నిరసనలో భాగంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో చేపట్టే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లాలోని అన్ని రకాల కార్మికులు, ఉద్యోగులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ హక్కుల కోసం గళమెత్తాలని కోరారు. కార్మికుల సమస్యల పరిష్కారం, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ, నాలుగు లేబర్ కోడ్ల రద్దు, ప్రజలకు మెరుగైన వైద్యం, మందులపై పన్నుల భారాన్ని తగ్గించడం తదితర డిమాండ్ల సాధన కోసం జరిగే ఈ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు కోరారు.

**పలువురు నాయకుల పాల్గొనడం**

ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు రాజనర్సు, సత్యం, గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బాల్నర్సు, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఇందిర, బాబాయ్, లక్ష్మి, సవిత, ఆశా యూనియన్ నాయకులు ఇందిర, రాజశ్రీ, మమత, మున్సిపల్ యూనియన్ నాయకులు ఆయాజ్, మహమ్మద్, సంతోష్, నర్సింగ్‌రావు, ప్రభు, ఏడారపు రాజు, దీవెన, శివ, రాజవ్వ, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నాయకులు వెంకటేష్, కిష్టగౌడ్, దుర్గయ్య, ప్రమీల, అమాలి సంఘం నాయకులు, బిల్డింగ్ వర్కర్స్ నాయకులు సాయిబాబా, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 10న కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగే జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కార్మిక, ఉద్యోగ, ప్రజా సంఘాల నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# కల్తీ కల్లు విక్రయిస్తే కేసులు నమోదు చేస్తాం

ఎల్లారెడ్డి ఎక్సైజ్ సీఐ షాకీర్ అహ్మద్ హెచ్చరిక



**ఎల్లారెడ్డి, ఆగస్టు -8(ప్రజా జ్యోతి )** కల్తీ కల్లు విక్రయిస్తే సహించేది లేదని, నిషేధిత మత్తు పదార్థాలు కలిపినట్లు తేలితే వెంటనే కేసు నమోదు చేసి దుకాణాల లైసెన్స్ రద్దు చేసి సీజ్ చేస్తామని ఎల్లారెడ్డి ఎక్సైజ్ సీఐ షాకీర్ అహ్మద్ హెచ్చరించారు. శనివారం ఎల్లారెడ్డి ఎక్సైజ్ శాఖ పరిధిలోని లింగంపేట్ మండలంలోని రాంపూర్, జల్దిపల్లి, కొండాపూర్ గ్రామాల్లోని కల్లు దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కామారెడ్డి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి.ముకుంద రెడ్డి ఆదేశాల మేరకు ఈ తనిఖీలు చేపట్టినట్లు సీఐ తెలిపారు. ఈ క్రమంలో 3 గ్రామాల్లోని మొత్తం 4 కల్లు దుకాణాలను పరిశీలించారు. అనుమానాస్పదంగా ఉన్న కల్లు శాంపిల్స్ ను సేకరించి పరీక్షల నిమిత్తం నిజామాబాద్ జిల్లా ల్యాబ్ కు పంపినట్లు వెల్లడించారు. ల్యాబ్ రిపోర్టులో కల్లులో నిషేధిత మత్తు పదార్థాలు ఉన్నట్లు తేలితే బాధ్యులపై కేసు నమోదు చేసి, సంబంధిత దుకాణాల లైసెన్స్ రద్దు చేసి సీజ్ చేస్తామని స్పష్టం చేశారు. ప్రజారోగ్యం దృష్ట్యా ఎవరూ కల్తీకి పాల్పడవద్దని సూచించారు. ఈ తనిఖీల్లో ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ శ్యామల, కానిస్టేబుల్స్ సురేష్, రాకేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# సింగూర్ నీటిని తాగునీటి అవసరాలకే వినియోగించాలి

-మొదటిపేజీ తరువాయి

సమృద్ధిగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున సింగూర్ జలాశయంలో మరో 4 టీఎంసీల వరకు వరద నీటిని నిల్వ చేసుకునేలా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. తద్వారా నిజామాబాద్, కామారెడ్డి, మెదక్ జిల్లాలకు రానున్న ఐదారు నెలల పాటు తాగునీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడవచ్చని పేర్కొన్నారు.

**జలసిరి కార్యక్రమాల ద్వారా భూగర్భ జలాల పెంపు**

వర్షపు ప్రతి చుక్కను ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించే లక్ష్యంతో కామారెడ్డి జిల్లాలో జలసిరి కార్యక్రమాలను విస్తృతంగా చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. వర్షపు నీటిని నిల్వ చేయడం, భూమిలోకి ఇంకేలా చర్యలు చేపట్టడం ద్వారా భూగర్భ జలమట్టాలను పెంచేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. అలాగే కామారెడ్డి జిల్లాలోని కౌలాస్ నాలా, పోచారం ప్రాజెక్టులు పూర్తిస్థాయి నీటిమట్టాన్ని సంతరించుకున్నాయని తెలిపారు. ఆయకట్టు పరిధిలోని పంటలకు సాగునీటిని అందించేందుకు అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సాగునీటి నిర్వహణ, పంటల ప్రణాళికపై అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో ఉమ్మడి జిల్లాలోని నిజాంసాగర్, శ్రీరాంసాగర్, సింగూర్, కౌలాస్ నాలా, పోచారం, రామడుగు తదితర జలాశయాల నీటి నిల్వల పరిస్థితి, ఆయకట్టు పంటలకు సాగునీటి సరఫరా, ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక, పంటల వైవిధ్యీకరణ తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, నిజామాబాద్ గ్రామీణ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్. భూపతిరెడ్డి, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి, నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, అదనపు కలెక్టర్ వి. భుజంగరావు, ట్రైనీ కలెక్టర్ సురేష్, జిల్లా రెవెన్యూ అధికారి గీత, నీటి పారుదల, భూగర్భ జలాలు, వ్యవసాయ, ఉద్యానవన కామారెడ్డి అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్ వై గిరి. బాన్సువాడ ఆర్డీఓ రవీందర్ రెడ్డి. కామారెడ్డి వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి.
తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నాటుసారా స్థావరాలపై ఎక్సైజ్ అధికారుల దాడులు





**ఐదు తండాల్లో విస్తృతంగా తనిఖీలు..**
**ఇద్దరిపై కేసులు నమోదు**
**4 లీటర్ల నాటుసారా స్వాధీనం.. 30 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం**
**గుడుంబా తయారు చేసినా.. విక్రయించినా కఠిన చర్యలు తప్పవు: ఎక్సైజ్ సీఐ సంపత్ కృష్ణ**

**కామారెడ్డి, టౌన్ ఆగస్టు 08 ప్రజా జ్యోతి** కామారెడ్డి జిల్లాలో నాటుసారా (గుడుంబా) తయారీ, విక్రయాలపై ఎక్సైజ్ అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. నాటుసారా తయారీకి పాల్పడుతున్న స్థావరాలపై వరుసగా దాడులు నిర్వహిస్తూ అక్రమ కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు చర్యలు చేపడుతున్నారు. జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ముకుందరెడ్డి ఆదేశాల మేరకు కామారెడ్డి ఎక్సైజ్ స్టేషన్ అధికారులు, సిబ్బంది శనివారం పరిధిలోని పలు తండాల్లో విస్తృతంగా గుడుంబా నిరోధక దాడులు నిర్వహించారు.

మైసమ్మ చెరువు తండా, గబ్బ్యానాయక్ తండా, ఎలుపుగొండ తండా, కంజర్లపల్లి తండా, నడిమి తండాల్లో అధికారులు తనిఖీలు చేపట్టారు. అనుమానిత ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ నాటుసారా తయారీ, నిల్వ, విక్రయాలకు సంబంధించిన వివరాలను సేకరించారు.

**4 లీటర్ల నాటుసారా స్వాధీనం**

ఎక్సైజ్ అధికారుల దాడుల్లో 4 లీటర్ల నాటుసారా పట్టుబడింది. నాటుసారా తయారీకి సిద్ధంగా ఉంచిన లి30 లీటర్ల బెల్లం పానకం (బెల్లం ఊట)లిను అధికారులు గుర్తించి ధ్వంసం చేశారు. అక్రమంగా నాటుసారా తయారీకి ఉపయోగించే పదార్థాలను నిర్వీర్యం చేసి, సంబంధిత ప్రాంతాల్లో తనిఖీలను ముమ్మరం చేశారు. నాటుసారా విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేసినట్లు కామారెడ్డి ఎక్సైజ్ సీఐ సంపత్ కృష్ణ తెలిపారు. నాటుసారా తయారీ, విక్రయాలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

**కఠిన చర్యలు తప్పవు**

గుడుంబా తయారీ, విక్రయాలు ప్రజల ఆరోగ్యానికి హానికరమని ఎక్సైజ్ అధికారులు పేర్కొన్నారు. అక్రమంగా నాటుసారా తయారు చేయడం, నిల్వ చేయడం లేదా విక్రయించడం వంటి చర్యలకు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని సీఐ సంపత్ కృష్ణ హెచ్చరించారు.

జిల్లాలో నాటుసారా తయారీ, విక్రయాలను పూర్తిగా అరికట్టేందుకు నిరంతరం నిఘా కొనసాగిస్తామని అధికారులు తెలిపారు. తండాలు, గ్రామీణ ప్రాంతాల్లో అక్రమంగా నాటుసారా తయారు చేస్తున్నట్లు సమాచారం అందితే వెంటనే ఎక్సైజ్ అధికారులకు తెలియజేయాలని ప్రజలకు సూచించారు.

**అధికారుల సమన్వయంతో దాడులు**

జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ముకుందరెడ్డి ఆదేశాల మేరకు చేపట్టిన ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐ శ్రీనివాసరావుతో పాటు సిబ్బంది మనోహర్ గౌడ్, రాజు, శరత్, రమాదేవి పాల్గొన్నారు. నాటుసారా నిర్మూలనలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో తనిఖీలు, దాడులు కొనసాగుతాయని ఎక్సైజ్ అధికారులు స్పష్టం చేశారు. నాటుసారా తయారీదారులు, విక్రయదారులపై నిరంతరం నిఘా ఉంచి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# యోగాసన పోటీల్లో విద్యార్థుల ప్రతిభ





**సదాశివనగర్, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా యోగా భవనంలో ఇండియన్ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి ఏడవ జిల్లా స్థాయి యోగాసనా పోటీలలో సదాశివనగర్ మోడల్ స్కూల్ విద్యార్థులు పాల్గొని పథకాలు సాధించడం జరిగింది అని ప్రిన్సిపల్ రాజారెడ్డి. తెలిపారు. ఆయన మాట్లాడుతూ అండర్ 14 బాయ్స్ విభాగంలో ఆర్టిస్ట్ పెయిర్ లో రెండవ స్థానంలో మనోహర్, సాత్విక్ నిలచి సిల్వర్ మెడల్ సాధించగా రితమిక్ పెయిర్ విభాగంలో శశాంక్, శ్రీవాత్సవ్ రెండవ స్థానంలో నుంచి సిల్వర్ మెడల్ సాధించడం జరిగింది రిథమిక పెయిర్ విభాగంలో భగవంత్ రెడ్డి, శ్రీమాన్ చారి మూడవ స్థానంలో నిలిచి బ్రాంజ్ మెడల్ సాధించారు. ట్రెడిషనల్ ఈవెంట్ విభాగంలో సాత్విక్ అండర్ 14 గర్ల్స్ విభాగంలో రితమిక్ పెయిర్ విభాగంలో మనుశ్రీ , వర్షిణీ నాలుగో స్థానంలో నిలవడం జరిగింది మెడల్స్ సాధించిన విద్యార్థులను కళాశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.

# విజేత పాఠశాలలో ఘనంగా బోనాల వేడుకలు

**గాంధారి, ఆగస్టు 08 (ప్రజాజ్యోతి)** గాంధారి మండల కేంద్రంలోని విజేత హైస్కూల్‌లో శనివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి వేడుకల్లో పాల్గొన్నారు. విద్యార్థుల సంప్రదాయ వేషధారణతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ సుధర్ రాథోడ్ మాట్లాడుతూ.. విద్యార్థులకు తెలంగాణ సంస్కృతి, ఆచారాలు, సంప్రదాయాలపై అవగాహన కల్పించేందుకు పాఠశాలలో పండుగలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాఠ్యాంశాలతో పాటు సాంస్కృతిక విలువలను విద్యార్థులకు పరిచయం చేయడం విద్యాసంస్థల బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వసుధ, లక్ష్మి, మధుమిత, భాగ్య, వసీమ, అనిత, స్పందన, వినోద, శ్రావణి, స్రవంతి, లక్ష్మీ ప్రసన్న, గణేష్‌తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.



# పోయిన ఫోన్.. మళ్లీ మీ చేతుల్లోకి!





**సి ఈ ఐ ఆర్ తో కామారెడ్డి పోలీసుల అద్భుత ఫలితాలు**

**ఈ ఏడాది 994 మొబైల్ ఫోన్ల రికవరీ విలువ రూ.1.59 కోట్లు**

**20 రోజుల్లోనే 200 ఫోన్లు స్వాధీనం.. బాధితులకు అప్పగింత**

**సి ఈ ఐ ఆర్ ద్వారా ఇప్పటివరకు 5,275 ఫోన్ల గుర్తింపు**

**రూ.8.44 కోట్ల విలువైన మొబైళ్లను బాధితులకు అందజేత**

**కామారెడ్డి, టౌన్ ఆగస్టు 08 (ప్రజాజ్యోతి)** మొబైల్ ఫోన్ పోయిందని ఇకపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను గుర్తించి బాధితులకు తిరిగి అందించడంలో కామారెడ్డి జిల్లా పోలీసులు విశేష ప్రతిభ కనబరుస్తున్నారని జిల్లా ఎస్పీ శ్రీ ఎం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సి ఈ ఐ ఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటి రిజిస్టర్ ) పోర్టల్‌ను సమర్థవంతంగా వినియోగిస్తూ జిల్లా పోలీసులు పెద్ద సంఖ్యలో పోగొట్టుకున్న, చోరీకి గురైన మొబైల్ ఫోన్లను గుర్తించి బాధితుల చేతికి తిరిగి అందిస్తున్నారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో మొబైల్ ఫోన్ కేవలం సమాచార మార్పిడి సాధనం మాత్రమే కాదని, అందులో బ్యాంకింగ్ వివరాలు, వ్యక్తిగత ఫోటోలు, ముఖ్యమైన పత్రాలు, ఇతర కీలక డేటా ఉంటుందని ఎస్పీ పేర్కొన్నారు. అందువల్ల మొబైల్ ఫోన్ పోగొట్టుకోవడం వల్ల ఆర్థికంగా, వ్యక్తిగతంగా, సైబర్ భద్రత పరంగా ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో బాధితులకు త్వరితగతిన న్యాయం అందించాలనే ఉద్దేశంతో కామారెడ్డి జిల్లా పోలీసు యంత్రాంగం మొబైల్ రికవరీపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు.

**ప్రత్యేక బృందంతో ముమ్మరంగా గాలింపు**

మొబైల్ ఫోన్లను వేగంగా గుర్తించి బాధితులకు అందించేందుకు ఇన్‌స్పెక్టర్ సంపత్ పర్యవేక్షణలో ఆర్‌ఎస్‌ఐ శ్రీ బాలరాజుతో పాటు ఐదుగురు కానిస్టేబుళ్లతో ప్రత్యేక సాంకేతిక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు ఎస్పీ వెల్లడించారు. ఈ ప్రత్యేక బృందం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ మొబైల్ ఫోన్లను ట్రాక్ చేసి రికవరీ చేస్తోందన్నారు.
ఈ బృందం ప్రతినెలా సగటున 150కు పైగా మొబైల్ ఫోన్లను రికవరీ చేస్తూ బాధితులకు తిరిగి అందజేస్తోందని ఎస్పీ తెలిపారు. సాంకేతికతను పోలీసు సేవల్లో సమర్థవంతంగా వినియోగిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్న ప్రత్యేక బృందాన్ని ఆయన అభినందించారు.

**20 రోజుల్లో 200 ఫోన్ల రికవరీ**

ఇటీవల నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో కామారెడ్డి జిల్లా పోలీసులు కేవలం 20 రోజుల్లోనే 200 మొబైల్ ఫోన్లను రికవరీ చేశారు. వీటి విలువ సుమారు రూ.32 లక్షలు ఉంటుందని ఎస్పీ తెలిపారు. ఈ ఏడాది ఇప్పటివరకు మొత్తం 994 మొబైల్ ఫోన్లను రికవరీ చేయగా, వాటి విలువ సుమారు రూ.1.59 కోట్లు ఉంటుందని వెల్లడించారు.
గత ఏడాది కూడా జిల్లా పోలీసులు సుమారు రూ.3 కోట్ల విలువైన 1,834 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి సంబంధిత బాధితులకు అందజేశారని గుర్తుచేశారు.

**సి ఈ ఐ ఆర్ తో భారీ స్థాయిలో రికవరీలు**

కామారెడ్డి జిల్లాలో సి ఈ ఐ ఆర్ పోర్టల్ అందుబాటులోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు 5,275 మొబైల్ ఫోన్లను ట్రాక్ చేసి గుర్తించినట్లు ఎస్పీ తెలిపారు. వీటి మొత్తం విలువ సుమారు రూ.8.44 కోట్లు ఉంటుందని, గుర్తించిన మొబైల్ ఫోన్లను విజయవంతంగా బాధితులకు అప్పగించినట్లు పేర్కొన్నారు. మొబైల్ రికవరీలో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్న ప్రత్యేక సాంకేతిక బృందాన్ని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ప్రజల సమస్యలకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుసంధానం చేస్తూ మరింత సమర్థవంతమైన పోలీసింగ్ అందించేందుకు చర్యలు కొనసాగుతాయని తెలిపారు.

ఫోన్ పోయిన వెంటనే ఏం చేయాలి?
మొబైల్ ఫోన్ పోయిన వెంటనే ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని ఎస్పీ సూచించారు. కాలయాపన చేయకుండా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని, మొబైల్ ఫోన్‌లోని సిమ్ కార్డు దుర్వినియోగం కాకుండా సంబంధిత మొబైల్ ఆపరేటర్ ద్వారా సిమ్‌ను బ్లాక్ చేయాలని సూచించారు.
అనంతరం సి ఈ ఐ ఆర్ పోర్టల్‌లో మొబైల్ ఫోన్‌కు సంబంధించిన ఈ ఏం ఈ ఐ నంబర్‌ను బ్లాక్ చేయడం ద్వారా ఫోన్‌ను ట్రాక్ చేయడానికి పోలీసులకు సహకరించాలని కోరారు. పోగొట్టుకున్న ఫోన్ ఇతరుల చేతుల్లోకి వెళ్లిన సందర్భంలో సైబర్ నేరాలకు ఉపయోగించే అవకాశం ఉన్నందున, ఫోన్ పోయిన వెంటనే తగిన జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యమని ఎస్పీ హెచ్చరించారు.
అదేవిధంగా మొబైల్ ఫోన్ పోయిన తర్వాత తమకు వచ్చే గుర్తుతెలియని కాల్స్, అనుమానాస్పద మెసేజ్‌లు, లింకులు క్లిక్ చేయకుండా అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు.
రికవరీ అయిన ఫోన్ కోసం సంప్రదించండి
కామారెడ్డి జిల్లా పోలీసులు రికవరీ చేసిన మొబైల్ ఫోన్లను పొందేందుకు బాధితులు తమ వద్ద ఉన్న సంబంధిత ధ్రువపత్రాలతో జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆర్‌ఎస్‌ఐ శ్రీ బాలరాజును సంప్రదించాలని అధికారులు తెలిపారు.
సంప్రదించాల్సిన ఫోన్ నంబర్: 8712686114
మొబైల్ ఫోన్ పోయిన ప్రతి ఒక్కరూ భయపడకుండా, పోలీసులకు వెంటనే సమాచారం అందించి సి ఈ ఐ ఆర్ సేవలను వినియోగించుకోవాలని జిల్లా పోలీసు శాఖ సూచించింది. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను గుర్తించి బాధితులకు తిరిగి అందించడంలో కామారెడ్డి జిల్లా పోలీసులు సాధిస్తున్న ఫలితాలు ప్రజల్లో పోలీసు శాఖపై మరింత నమ్మకాన్ని పెంచుతున్నాయని అధికారులు పేర్కొన్నారు.

## నూతన పి ఏ సి ఎస్ చైర్మన్ భీంరెడ్డికి సన్మానం

**ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీని మర్యాదపూర్వకంగా కలిసిన తిరుపరి భీంరెడ్డ**



**కామారెడ్డి టౌన్ ఆగస్టు 08 ప్రజా జ్యోతి** భిక్నూర్ మండలం తిప్పాపూర్ గ్రామానికి చెందిన తిరుపరి భీంరెడ్డి నూతన పి ఏ సి ఎస్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం) సొసైటీ చైర్మన్‌గా నియమితులైన సందర్భంగా ఆయనకు పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు. నూతన బాధ్యతలు స్వీకరించిన భీంరెడ్డి శనివారం హైదరాబాద్‌లో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు శ్రీ షబ్బీర్ అలీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్‌గా తనను నియమించడంలో సహకరించిన షబ్బీర్ అలీకి తిరుపరి భీంరెడ్డి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయనను నాయకులు, అభిమానులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా భీంరెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పి ఎ సి ఎస్ చైర్మన్‌గా బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సంక్షేమం, సహకార సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. సొసైటీ ద్వారా రైతులకు అందే సేవలను మరింత మెరుగుపరచడంతో పాటు, రైతుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. తిప్పాపూర్ ప్రాంతంలోని రైతులకు పి ఏ సి ఎస్ ద్వారా అందే సేవలు, రుణ సదుపాయాలు, వ్యవసాయానికి సంబంధించిన సహకారం మరింత సమర్థవంతంగా అందేలా చర్యలు తీసుకుంటానని భీంరెడ్డి పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భిక్నూర్ మండల అధ్యక్షులు నరేందర్, తిప్పాపూర్ సర్పంచ్ లింగారెడ్డి, వరలక్ష్మి, కనకవ్వ, సుభాకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రమేష్, కొమురయ్య, యాదగిరి, మాసయ్య, మధుసూదన్, వినయ్, కోటయ్య తదితరులు పాల్గొని నూతన్రూాజూ చైర్మన్ తిరుపరి భీంరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఇదే వార్తను ఇంకా పెద్దగా, రాజకీయ ప్రాధాన్యతతో పాటు భీంరెడ్డి భవిష్యత్ కార్యాచరణను హైలైట్ చేస్తూ మొదటి పేజీ వార్త శైలిలో కూడా తయారు చేయగలను.

## నూతన పి ఏ సి ఎస్ చైర్మన్ చిందల శ్రీనివాస్ రెడ్డికి ఘన సన్మానం

**కామారెడ్డి మండల సొసైటీ చైర్మన్‌గా నియామకం**

**రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీని మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీనివాస్ రెడ్డి**





**కామారెడ్డి టౌన్ ఆగస్టు 08 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండల నూతన పి ఏ సి ఎస్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం) చైర్మన్‌గా చిందల శ్రీనివాస్ రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఘనంగా సన్మానించారు. నూతన బాధ్యతలు చేపట్టిన అనంతరం చిందల శ్రీనివాస్ రెడ్డి శనివారం హైదరాబాద్‌లో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు శ్రీ షబ్బీర్ అలీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తనను పి ఏ సి ఎస్ చైర్మన్‌గా నియమించేందుకు సహకరించినందుకు షబ్బీర్ అలీకి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

**రైతుల సంక్షేమానికి కృషి చేస్తా**

ఈ సందర్భంగా చిందల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పి ఏ సి ఎస్ చైర్మన్‌గా బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కామారెడ్డి మండల పరిధిలోని రైతులకు సహకార సంఘం ద్వారా అందాల్సిన సేవలను మరింత మెరుగుపరిచేందుకు తన వంతు కృషి చేస్తానని చెప్పారు. రైతుల అవసరాలను గుర్తించి వారికి అందుబాటులో ఉండే విధంగా పి ఏ సి ఎస్ కార్యకలాపాలను కొనసాగిస్తానని, రైతులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

**నాయకుల అభినందనలు**

చిందల శ్రీనివాస్ రెడ్డి పి ఏ సి ఎస్ చైర్మన్‌గా నియమితులైన సందర్భంగా పలువురు నాయకులు ఆయనను అభినందించారు. నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ రైతులకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, కామారెడ్డి మండల అధ్యక్షులు రాజగౌడ్, కామారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ లోకోటి సుదర్శన్ రావు ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బాలరాజు, రాజు, రాజేష్, సీతారాం నాయక్, రమేష్ నాయక్, రమేష్, వెంకటేశ్వర్, సాయిలు, లింగం, కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. నూతన పి ఏ సి ఎస్ చైర్మన్‌గా చిందల శ్రీనివాస్ రెడ్డి నియామకం పట్ల కామారెడ్డి మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఆయన నాయకత్వంలో సహకార సంఘం మరింత అభివృద్ధి సాధించి రైతులకు ప్రయోజనం చేకూరుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## గాంధారిలో గంజాయి పట్టివేత

**సదశివనగర్ సి ఐ సంతోష్ కుమార్ వెల్లడి**



**గాంధారి, ఆగస్టు 08(ప్రజాజ్యోతి )** గాంధారి మండల కేంద్రంలో గంజాయి అక్రమ రవాణా, విక్రయాలకు పాల్పడుతున్న ఇద్దరిని పోలీసులు పట్టుకున్నారు. వారి నుంచి 2.402 కిలోల ఎండిన గంజాయి, 12 జిప్‌లాక్ ప్యాకెట్లు, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. శనివారం సదాశివనగర్ సీఐ బి. సంతోష్‌కుమార్ కేసు వివరాలను వెల్లడించారు.విశ్వసనీయ సమాచారం మేరకు జిల్లా ఎస్పీ ఆదేశాలు, డీఎస్పీ పర్యవేక్షణలో సదాశివనగర్ సీఐ సంతోష్‌కుమార్, గాంధారి ఇన్‌చార్జి ఎస్ఐ నరేష్ ఆధ్వర్యంలో పోలీసులు శనివారం గాంధారి–చేద్మల్ రహదారిలోని అయ్యప్ప ఆలయం సమీపంలో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా అనుమానాస్పదంగా వెళ్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకుని విచారించగా గంజాయి అక్రమ విక్రయాల వ్యవహారం వెలుగులోకి వచ్చింది.పోలీసుల వివరాల ప్రకారం.. గాంధారి మండలానికి చెందిన మాథుర్ సింగ్ వద్ద 2.235 కిలోల గంజాయి, ఓ మైనర్ వద్ద 167 గ్రాముల గంజాయి లభించింది. గంజాయిని చిన్నచిన్న ప్యాకెట్లుగా తయారు చేసి గాంధారి పరిసర ప్రాంతాలతో పాటు కామారెడ్డి రైల్వే స్టేషన్, బస్టాండ్ ప్రాంతాల్లో విక్రయిస్తున్నట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. మిగిలిన గంజాయిని హైదరాబాద్‌కు తరలించి అధిక ధరకు విక్రయించేందుకు పథకం వేసినట్లు పోలీసులు గుర్తించారు.మాథుర్ సింగ్‌ను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచినట్లు సీఐ తెలిపారు. మైనర్‌ను నిబంధనల ప్రకారం జువెనైల్ జస్టిస్ బోర్డు ఎదుట హాజరుపరచనున్నట్లు వెల్లడించారు. నిందితుల నుంచి ూా 17 9023 నంబర్ గల ప్యాషన్ ప్రో ద్విచక్ర వాహనం కూడా స్వాధీనం చేసుకున్నారు.గంజాయి, ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలపై నిఘా మరింత కఠినతరం చేసినట్లు సీఐ సంతోష్‌కుమార్ తెలిపారు. మత్తు పదార్థాలపై సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు.ఈ కేసును ఛేదించిన సీఐ బి. సంతోష్‌కుమార్, ఎస్ఐలు నరేష్, పుష్పరాజ్, ఏఎస్సై ప్రకాష్, పోలీసు సిబ్బంది సంజయ్, వీరప్రసాద్, బంతిలాల్‌ను జిల్లా ఎస్పీ అభినందించినట్లు సీఐ తెలిపారు.

## మర్కల్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా ఆషాడం మాసబోనాల కార్యక్రమం



**సదాశివనగర్, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలం మర్కల్ గ్రామంలో శుక్రవారం ప్రాథమిక పాఠశాలలో ఆషాడ మాస బోనాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఉదయం బోనాలను అందంగా అలంకరించి ఊరిలో ఊరేగింపుగా తీసుకెళ్లి కట్ట మైసమ్మకు బోనాలను సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంగెం శ్రీనివాస్, ఉపాధ్యాయులు కార్తీక్. సౌమ్య. అఖిల, రమ్య, విమల స్కావెంజర్స్ లావణ్య సుజాత మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

## చదువుతోపాటు ఆటల్లో రాణిస్తున్న గురుకుల విద్యార్థులు

**--రాష్ట్రస్థాయి పోటీల్లో సిల్వర్ మెడల్ సాధించిన అమృత**

**--విద్యార్థిని ని అభినందించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శోభారాణి**




**సదాశివనగర్, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి)** రాష్ట్రస్థాయి పోటీల్లో పథకాలు సాధించిన విద్యార్థులను అభినందించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శోభారాణి. ప్రిన్సిపల్ మాట్లాడుతూ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ కళాశాల మర్కల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీల్లో కామారెడ్డి జిల్లా తరఫున జవలిన్ త్రో పోటీల్లో అమృత అండర్ 18 విభాగంలో పాల్గొని రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని సిల్వర్ మెడల్ సాధించడం జరిగిందని అన్నారు. ఈ పోటీలు హనుమకొండలో జేఎన్టీయూ స్టేడియం లో ఈనెల 8 న జరగగా జిల్లా తరఫున పాల్గొని పథకాలు సాధించారన్నారు. పథకాలు సాధించిన విద్యార్థిని కళాశాల వైస్ ప్రిన్సిపల్ కృష్ణవేణి. వ్యాయామ ఉపాధ్యాయురాలు రమాదేవి. ఉపాధ్యాయ బృందం విద్యార్థిని అభినందించారు.

## రోడ్డు అధ్వానంగా.. అంబులెన్స్ రాక

-మొదటిపేజీ తరువాయి



బాధపడుతున్న వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్, ఫైర్ ఇంజన్ వంటి అత్యవసర వాహనాలు సైతం సులభంగా రాకపోకలు సాగించలేని పరిస్థితి ఉంటే ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఓ వృద్ధురాలిని ఆస్పత్రికి తరలించేందుకు సిబ్బంది భుజాలపై మోసుకెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడటం రోడ్డు పరిస్థితికి అద్దం పడుతోందని స్థానికులు పేర్కొన్నారు. అభివృద్ధి చెందుతున్న జిల్లా కేంద్రంలోనే ఇలాంటి దుస్థితి నెలకొనడం బాధాకరమని వారు అన్నారు.

**వెంటనే రోడ్డు మరమ్మతులు చేపట్టాలి**

15వ వార్డులో రోడ్డు పరిస్థితిని అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే పరిశీలించి అవసరమైన మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. వర్షాల సమయంలో రోడ్డు మరింత అధ్వానంగా మారడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ప్రజల రాకపోకలకు మాత్రమే కాకుండా అత్యవసర సేవలకు కూడా ఎలాంటి ఆటంకం లేకుండా రహదారిని అందుబాటులోకి తీసుకురావాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి 15వ వార్డులో రోడ్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు. అంబులెన్స్ కూడా రాలేని రోడ్డు పరిస్థితి.. వృద్ధురాలిని భుజాలపై మోసుకెళ్లాల్సిన దుస్థితి.. ఇకనైనా అధికార యంత్రాంగం స్పందించి రహదారి సమస్యను పరిష్కరిస్తుందా లేదా అని స్థానికులు ఎదురుచూస్తున్నారు.

# అంతర్ జిల్లా దొంగల ముఠా అరెస్ట్



--5 గురు నిందితులు అదుపులోకి 4 మోటార్ సైకిళ్లు స్వాధీనం
--3 బైక్‌లు చోరీకి గురి
--నేరానికి వినియోగించిన మరో బైక్ సీజ్
--పోలీసు బృందాలను అభినందించిన జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర

**సదాశివనగర్, ఆగస్టు 08 (ప్రజాజ్యోతి)** జిల్లా లో మోటార్ సైకిళ్లను లక్ష్యంగా చేసుకుని వరుస చోరీలకు పాల్పడుతున్న ఐదుగురు సభ్యుల ముఠాను సదాశివనగర్ పోలీసులు ఎట్టకేలకు పట్టుకున్నారు. నిందితుల నుంచి చోరీకి గురైన మూడు మోటార్ సైకిళ్లతో పాటు నేరాలకు ఉపయోగించిన మరో మోటార్ సైకిల్ కలిపి మొత్తం నాలుగు మోటార్ సైకిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుల వద్ద ఉన్న మొబైల్ ఫోన్లను కూడా స్వాధీనం చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నారు.
ఈ కేసును ఛేదించడంలో సమర్థవంతంగా పనిచేసిన సదాశివనగర్ పోలీసులను కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర అభినందించారు.

ఫిర్యాదుతో దర్యాప్తు ప్రారంభించగా

సదాశివనగర్ కు చెందిన హనుమంత్ రాజు తన బజాజ్ పల్సర్ మోటార్ సైకిల్ జూలై 24న చోరీకి గురైనట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు సదాశివనగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.
జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు, ఎల్లారెడ్డి డీఎస్పీ పర్యవేక్షణలో సదాశివనగర్ సీఐ బి. సంతోష్ కుమార్. ఎస్సై పుష్పరాజ్. ఆధ్వర్యంలో రెండు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేశారు. పోలీసులు వివిధ కోణాల్లో దర్యాప్తు చేపట్టి అనుమానితుల కదలికలపై నిఘా పెట్టారు.

ఆసుపత్రులు, హోటళ్లు, రైల్వే స్టేషన్లే లక్ష్యం

పోలీసుల దర్యాప్తులో ముఠా సభ్యులు పక్కా ప్రణాళికతో మోటార్ సైకిళ్లను చోరీ చేస్తున్నట్లు వెల్లడైంది. పోలీసుల వివరాల ప్రకారం షేక్ ఇమ్రాన్ (ఎ 1) అద్నాన్ ఖాన్ (ఎ 2)లు టీవీఎస్ రైడర్ మోటార్ సైకిల్‌పై తిరుగుతూ ఆసుపత్రులు, హోటళ్లు, రైల్వే స్టేషన్లు తదితర ప్రాంతాల్లో పార్క్ చేసిన మోటార్ సైకిళ్లను గుర్తించి చోరీ చేసేవారు.
చోరీ చేసిన మోటార్ సైకిళ్లను సయ్యద్ జుబేర్ (ఏ 4), షేక్ అయాన్ (ఏ 5), సచిన్ (ఏ 6)లకు తక్కువ ధరకు విక్రయించేవారని పోలీసులు తెలిపారు. అనంతరం వాటికి నకిలీ నంబర్ ప్లేట్లు అమర్చి, అసలు గుర్తింపును మార్చి ఎక్కువ ధరకు విక్రయించేందుకు ప్రయత్నించేవారని దర్యాప్తులో తేలినట్లు పోలీసులు వెల్లడించారు.

పద్మాజీవాడి ఎక్స్‌రోడ్ వద్ద పట్టివేత

శనివారం పద్మాజీవాడి ఎక్స్‌రోడ్ బ్రిడ్జి వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఐదుగురు వ్యక్తులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా మోటార్ సైకిల్ చోరీలకు సంబంధించిన కీలక విషయాలు వెలుగులోకి వచ్చినట్లు పోలీసులు తెలిపారు. నిందితుల వద్ద నుంచి చోరీకి గురైన మూడు పల్సర్ మోటార్ సైకిళ్లు, నేరానికి ఉపయోగించిన ఒక టీవీఎస్ రైడర్ బైక్, అలాగే వారి వద్ద ఉన్న మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

మరిన్ని చోరీలపై ఆరా

ఈ ముఠా మరికొన్ని ప్రాంతాల్లో కూడా మోటార్ సైకిళ్ల చోరీలకు పాల్పడిందా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. నిందితుల గత కార్యకలాపాలు, చోరీ చేసిన వాహనాల విక్రయానికి సంబంధించిన వ్యవహారాలు, ఇతర వ్యక్తుల ప్రమేయం తదితర అంశాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు.
అంతర్‌జిల్లా స్థాయిలో బైక్ చోరీలకు పాల్పడుతున్న ముఠాను సమర్థవంతంగా పట్టుకోవడంపై జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర పోలీసు అధికారులను, ప్రత్యేక బృందాల సిబ్బందిని అభినందించారు. ప్రజలు తమ వాహనాలను పార్కింగ్ చేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాల కదలికలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.
పోలీసుల సమర్థవంతమైన దర్యాప్తుతో అంతర్‌జిల్లా బైక్ దొంగల ముఠా గుట్టురట్టు కావడంతో వాహన చోరీలకు అడ్డుకట్ట వేసే దిశగా పోలీసులు మరింత కఠిన చర్యలకు సిద్ధమవుతున్నారు.

# రైతాంగ ప్రయోజనాలను కాపాడేందుకు సమిష్టిగా కృషి చేద్దాం

**జిల్లా నీటి పారుదల సలహా మండలి సమావేశంలో ప్రభుత్వ సలహాదారు పోచారం, ఎమ్మెల్యేలు**
**నిజామాబాద్ కలెక్టర్ భవేష్ మిశ్రా అధ్యక్షతన కొనసాగిన సమావేశం**
**వర్చువల్ ద్వారా పాల్గొన్న కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**



**నిజామాబాద్ :** నిజామాబాద్ ఉమ్మడి జిల్లా రైతాంగం ప్రయోజనాలను కాపాడడమే పరమావధిగా అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి సమిష్టిగా కృషి చేద్దామని శాసన సభ్యులు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రధాన సమావేశ మందిరంలో శనివారం నిజామాబాద్ కలెక్టర్ భవేష్ మిశ్రా అధ్యక్షతన జిల్లా నీటి పారుదల సలహా మండలి సమావేశం జరిగింది. ప్రభుత్వ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్.భూపతిరెడ్డి, అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డిలు విచ్చేయగా, కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ వర్చువల్ విధానం ద్వారా పాల్గొన్నారు. ఉమ్మడి జిల్లాలోని నిజాంసాగర్, శ్రీరాంసాగర్, సింగూరు, కౌలాస్ నాలా, పోచారం, రామడుగు తదితర జలాశయాలలో నీటి నిల్వల స్థితిగతులు, ఆయకట్టు పంటలకు సాగు నీటిని అందించే వెసులుబాటు, ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక, పంటల వైవిధ్యీకరణకై రైతులకు అవగాహన కల్పించడం తదితర అంశాలపై చర్చించారు. ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, వివిధ జలాశయాల ద్వారా యాసంగి పంటలకు సాగు నీటిని అందించేందుకు వీలుగా ప్రతీ సంవత్సరం రబీ సీజన్ సమయంలో జిల్లా నీటి పారుదల సలహా మండలి సమావేశాలు జరిగేవని గుర్తు చేశారు. అయితే ఈసారి ఎల్ నినో ప్రభావం వల్ల రైతులు నష్టపోకుండా తగిన చర్యలు తీసుకునేందుకు వీలుగా ప్రభుత్వ సూచనల మేరకు ఖరీఫ్ సీజన్ సమయంలోనే ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ఎల్ నినో ప్రభావం వల్ల మునుముందు వర్షాలు తక్కువగా కురిసే అవకాశాలు ఉన్నందున, వరి పంట విత్తుకున్న రైతులు నష్టపోకుండా అధికారులు చొరవ చూపాలన్నారు. ఇంకా పంట వేసుకోని రైతులు ఆరుతడి పంటలు, కూరగాయలు, ఆయిల్ పామ్ సాగు చేసేలా రైతు వేదికల ద్వారా విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. ప్రస్తుతం నారు ముదిరిపోయినందున వరి నాట్లు వేసే సమయం మించిపోయిందని, ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయడమే మేలు చేకూరుస్తుందని అన్నారు. వ్యవసాయ, ఉద్యానవన, నీటి పారుదల, రెవెన్యూ తదితర శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేస్తూ, క్షేత్రస్థాయిలో రైతులకు అవసరమైన తోడ్పాటును అందించాలని హితవు పలికారు.
నిజామాబాద్ కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ, ఇటీవల తుపాను ప్రభావంతో కొంతవరకు వర్షాలు కురిసినప్పటికీ, ఎల్ నినో కారణంగా ఆగస్టు, సెప్టెంబర్ మాసాలలో వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశాలు ఉన్నందున అందుబాటులో ఉన్న నీటి వనరులను ఎంతో జాగ్రత్తగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇప్పటికే జిల్లాలో 3.96 లక్షల ఎకరాల విస్తీర్ణంలో వరి పంట వేసుకున్నారని, కమాండ్, నాన్ కమాండ్ ఏరియాలలో ఇంకనూ 45 వేల ఎకరాల విస్తీర్ణంలో పంటలు విత్తుకోవాల్సి ఉన్నందున వరికి బదులుగా జొన్న, మొక్కజొన్న, కూరగాయలు, పప్పుదినుసులు వంటి ఆరుతడి పంటలతో పాటు ఆయిల్ పామ్ సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆయిల్ పామ్ సాగు ఎంతో శ్రేయస్కరం అయినందున వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. 80 టీ.ఎం.సీల పూర్తిస్థాయి సామర్థ్యం కలిగిన శ్రీరాంసాగర్ రిజర్వాయర్ లో గత ఏడాది తరహాలోనే ఈసారి కూడా ప్రస్తుత సమయానికి 40 టీ.ఎం.సీల నీరు నిలువ ఉందన్నారు. అయితే ఈ రిజర్వాయర్ ద్వారా ఆయకట్టు పంటలకు ఏ మేరకు సాగునీటిని విడుదల చేయాలన్నది ఈ నెలాఖరు (ఆగస్టు చివరి వారం)లో రాష్ట్ర స్థాయిలో నిర్వహించనున్న శివం కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారని తెలిపారు. నిజాంసాగర్ ప్రాజెక్టు కింద నిజామాబాద్ జిల్లాలో లక్షా 15 వేల ఆయకట్టు విస్తీర్ణం ఉందని, ఈ జలాశయంలో ప్రస్తుతం 10.78 టీ.ఎం.సీల నీరు నిలువ ఉన్నందున ఆయకట్టుకు మూడు నుండి నాలుగు తడులు సాగు నీటిని అందించేందుకు అవకాశం ఉందన్నారు. రైతులు వేసుకున్న వరి పంటను పరిరక్షించేలా, ఇంకనూ పంటలు విత్తుకోని భూములలో ఆరుతడి పంటలు, కూరగాయలు, ఆయిల్ పామ్ సాగు చేపట్టేలా రైతులను ప్రోత్సహించేందుకు వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో చిత్తశుద్ధితో కృషి చేయాలని సూచించారు. కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్ జిల్లాల తాగునీటి అవసరాలకు ఉపయోగపడుతున్న సింగూర్ రిజర్వాయర్ కు మరమ్మతులు చేపడుతున్న కారణంగా సామర్థ్యం మేరకు నీటిని నిలువ ఉంచే పరిస్థితి లేదని, ప్రస్తుతం నిలువ ఉన్న 4.140 టీ.ఎం.సీల నీటిని తాగునీటి సరఫరాకే వినియోగించాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఇది 60 నుండి 90 రోజులకే సరిపోతుందని, దీనిని దృష్టిలో పెట్టుకుని వర్షాలు కురిసినట్లయితే మరో 4 టీ.ఎం.సీల వరకు వరద జలాలను సింగూర్ లో నిలువ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. తద్వారా పై మూడు జిల్లాలకు వచ్చే ఐదారు నెలల వరకు తాగునీటి సరఫరాకు ఇబ్బంది ఉండదని సూచించారు. భూగర్భ జలాలు గణనీయంగా వృద్ధి చెందేలా జిల్లాలో జలసిరి కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపడుతున్నామని తెలిపారు. కాగా, కామారెడ్డి జిల్లాలోని కౌలాస్ నాల, పోచారం ప్రాజెక్టులు పూర్తిస్థాయి నీటి మట్టాన్ని సంతరించుకున్నాయని, నిర్దేశిత ఆయకట్టుకు సాగు నీటిని అందించవచ్చని అన్నారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితుల్లో అందుబాటులో ఉన్న నీటి వనరులను ఎంతో జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎక్కడ కూడా చెరువులకు గండ్లు పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. బోరుబావులపై ఆధారపడి అత్యధిక మంది రైతులు పంటలు సాగు చేస్తున్నందున భూగర్భ జలాలు వృద్ధి చెందేలా వాటర్ షెడ్ కార్యక్రమాలను విరివిగా చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి మాట్లాడుతూ, నిజాంసాగర్ చివరి ఆయకట్టు ప్రాంతంగా ఉన్న ఆర్మూర్ నియోజకవర్గానికి కాలువలు సక్రమంగా లేక సాగర్ జలాలు అందడం లేదని అన్నారు. కేవలం గుత్ప ఎత్తిపోతల పథకం ద్వారా 40వేల ఎకరాలకు సాగు నీరు అందుతోందని తెలిపారు. దీనివల్ల అనేకమంది బతుకుదెరువు కోసం గల్ఫ్ కు వలస వెళ్ళారని, ప్రస్తుతం సాగునీటిని అందించకపోతే మరింత మంది గల్ఫ్ బాట పట్టే ప్రమాదం ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఆర్మూర్, ఆలూర్, నందిపేట తదితర మండలాల లోని ఆయకట్టుకు ఎత్తిపోతల ద్వారానైనా సాగు నీటిని అందించాలని కోరారు. నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ, ఎల్ నినో పరిస్థితులను సవాల్ గా స్వీకరిస్తూ, అన్ని వర్గాల వారిని దీని ప్రభావం బారి నుండి కాపాడేలా అధికారులు సమగ్ర కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని సూచించారు. తుపాను ప్రభావం వల్ల ఇటీవల కురిసిన వర్షాలు కొంత ఉపశమనం కలిగించాయని, అందుబాటులోకి వచ్చిన నీటి వనరులను వృధా కాకుండా పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీ.ఆర్.ఓ గీత, ఇరిగేషన్, గ్రౌండ్ వాటర్, వ్యవసాయ, ఉద్యానవన తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘన -- ఇర్ఫాన్ సస్పెన్షన్

**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 08 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఇర్ఫాన్ పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించిన నేపథ్యంలో, పార్టీ నిబంధనల ప్రకారం ఇర్ఫాన్ ని కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.కాంగ్రెస్ పార్టీకి క్రమశిక్షణ,పార్టీ ఐక్యత, నాయకత్వ నిర్ణయాలను గౌరవించడం అత్యంత ముఖ్యమైన అంశాలు. పార్టీ సిద్ధాంతాలకు, నాయకత్వ ఆదేశాలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై పార్టీ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది.కాంగ్రెస్ పార్టీ ఎల్లారెడ్డి నియోజకవర్గం

## బోనాలకు ముస్తాబైన శ్రీశ్రీశ్రీ ముత్యాల పోచమ్మ ఆలయం




**ఎల్లారెడ్డి, ఆగస్టు 08 (ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డి పట్టణంలో నేడు జరిగే శ్రీశ్రీశ్రీ ముత్యాల పోచమ్మ అమ్మవారి బోనాల ఉత్సవాలకు ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది.
శనివారం రాత్రి తీసిన దృశ్యాల్లో ఆలయ ప్రాంగణమంతా రంగురంగుల తోరణాలు, విద్యుత్ దీపాల కాంతులతో కళకళలాడుతోంది.ఆలయం ముందు పువ్వులతో రంగు మండపాన్ని ఏర్పాటు చేశారు. ఎర్రని రంగులతో ఆకాశమంతా పందిరిలా అల్లుకున్నాయి.ఉత్సవాలను విజయవంతం చేసేందుకు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఉదయం నుంచే మహిళలు బోనాలు, పసుపు-కుంకుమలతో అమ్మవారిని దర్శించుకునేందుకు భారీగా తరలిరానున్నట్లు అన్నారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన బోనాల పండుగను ఎల్లారెడ్డి ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కమిటీ సభ్యులు తెలిపారు.

## పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఘనంగా స్కూల్ క్యాబినెట్ ఎన్నికలు

**కరీంనగర్ :** పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ సీబీఎస్‌ఈ పాఠశాలలో శనివారం స్కూల్ క్యాబినెట్ ఎన్నికలను ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించారు. హెడ్ బాయ్, హెడ్ గర్ల్‌తో పాటు క్రీడలు, క్రమశిక్షణ, సాంస్కృతిక విభాగాల లీడర్లు, డిప్యూటీ లీడర్లను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇ-బ్యాలెట్ విధానంలో ఎన్నుకున్నారు. ఎన్నికల ప్రక్రియలో విద్యార్థులే బూత్, ఎన్నికల, ప్రిసైడింగ్ అధికారులుగా బాధ్యతలు నిర్వహించడం విశేషం. ముఖ్య అతిథులుగా ఏసీపీ తంగేళ్ల ప్రవీణ్ కుమార్, తహసీల్దార్ సుగాటి కోటేశ్వర్ రావు, విద్యాసంస్థల అధినేత డా. ఇ. ప్రసాద్ రావు హాజరై విద్యార్థులకు నాయకత్వం, బాధ్యత, క్రమశిక్షణ, ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులని, చిన్ననాటి నుంచే ప్రజాస్వామ్య విలువలపై అవగాహన కల్పించడం ద్వారా బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దవచ్చని అతిథులు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ప్రసూన, రష్మిత, అనూకర్ రావు, రాకేశ్ తదితరులు, ప్రధానోపాధ్యాయుడు గోపీకృష్ణ, కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శతచండీ యాగంతో ఇందూరు పావనం

**అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ**

**ఇందూరు:** శత చండీయాగంతో ఇందూరు పావనమైందని, లోక కళ్యాణార్థం యాగం చేయడం అద్భుతమని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. మర్చంట్ అసోసియేషన్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్, ఉమామహేశ్వర ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని మార్కెట్ యార్డులో నిర్వహించిన శత చండీయాగం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈ యాగంతో ఎల్ నినో పరిస్థితులను అధిగమించి మంచి వర్షాలు కురవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ మూడు రోజుల యాగం ఫలితం మొదటి రోజే చూశామని సమృద్ధిగా వర్షం కురిసిందని గుర్తు చేశారు. రైతు బాగుంటే అందరూ బాగుంటారని, దేశం బాగుంటందన్నారు. హిందూ ధర్మంలో మాత్రమే “సర్వే జన సుఖినో భవంతు” అని అంటారని, అందరికోసం వేడుకోవడం జరుగుతుందన్నారు. ప్రధానంగా యాగం నిర్వహణకు కృషి చేసిన అన్ని సంఘాలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, మర్చంట్ అసోసియేషన్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్, ఉమామహేశ్వర ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## రొంపి కుంటలో చేనేత దినోత్సవం.

**కమాన్ పూర్ :** జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా కమాన్‌పూర్ మండల పద్మశాలి సేవా సంఘం మండల అధ్యక్షులు, మాజీ సర్పంచ్ కుందారపు బాపు నేత ఆధ్వర్యంలో “ఆత్మీయ సన్మాన కార్యక్రమం” శుక్రవారం రాత్రి రొంపికుంటలోని పద్మశాలి భవనంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పెద్దపెల్లి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు వేముల రామ్మూర్తి పాల్గొన్నారు. విశిష్ట అతిథులుగా హాజరైన ఇటీవల నూతనంగా ఎన్నికైన మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, రామగుండం కార్పొరేటర్ దాసరి సాంబమూర్తి, శ్రీ ఆదివరాహ స్వామి దేవస్థానం డైరెక్టర్ కుందారపు శంకర్ లను అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా 2025-26 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్షల్లో 500 మార్కులకు పైగా సాధించి ఉమ్మడి కమాన్‌పూర్ మండలంలోని రొంపికుంట, నాగారం, గొల్లపల్లి, సిద్ధిపల్లి, జూలపల్లి, కల్వచర్ల, నాగెపల్లి గ్రామాలకు చెందిన పద్నాలుగు మంది పద్మశాలి విద్యార్థులను వారి తల్లిదండ్రులతో కలిపి శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించారు. కల్వచర్లకు చెందిన వేముల చరత్ చంద్ర 576 మార్కులతో అత్యధిక మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. అదేవిధంగా వివిధ రంగాలలో విశేష సేవలు అందించిన పద్మశాలి కుల బంధువులను కూడా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ చేనేత వృత్తిని కాపాడుకోవడంతో పాటు విద్యలో పిల్లలు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పిలుపునిచ్చారు. గత ఏడు సంవత్సరాలుగా క్రమం తప్పకుండా చేనేత దినోత్సవాన్ని నిర్వహిస్తూ విద్యార్థుల ప్రతిభను గుర్తిస్తున్న కుందారపు బాపు సేవలను అందరూ అభినందించారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు కొలిపాక సత్తయ్య, సాయిరి మహేందర్, డివిజన్ ఉపాధ్యక్షులు భీముని వెంకటస్వామి, మాజీ సర్పంచి/మాజీ జడ్పీటీసీ ఎల్లే రామ్మూర్తి, రామగిరి కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షులు బండారి సదానందం, జర్నలిస్ట్ మాటేటి కుమార్, జిల్లా పద్మశాలి సంఘం కార్యవర్గ సభ్యులు కూచన మల్లయ్య మహర్షి ఓదెల పద్మశాలి మండల అధ్యక్షులు పర్ష రమేష్, సిద్ది పల్లె సర్పంచ్ శ్రీమతి బంగారు కళ్యాణి మహేష్, చిన్న ఓదాల సర్పంచ్ నాగుల రాజయ్య, మాజీ కౌన్సిలర్ ములుకుంట్ల కృష్ణస్వామి, మాజీ సర్పంచులు రామ్ రాజశేఖర్, సింగిల్ విండో డైరెక్టర్ గుండేటి శ్రీమూర్తి, వార్డు సభ్యులు కొండి అనిల్, కనుకుంట్ల రాజేందర్, మానాల ప్రభాకర్, వేముల వెంకటేశం, మెరుగు శ్రీనివాస్, తదితర నాయకులు మరియు పెద్దఎత్తున కుల బంధువులు పాల్గొన్నారు.

## భవనంపై జారిపడి కార్మికుడు మృతి

**ఘట్కేసర్ :** మేడ్చల్ జిల్లా పోచారం జోడిమెట్ల హరి హర కన్స్ట్రక్షన్ లో విషాదం జరిగింది మధ్యప్రదేశ్ కు చెందిన వినోద్ కుమార్( 37) భవన కార్మికుడు 15వ అంతస్తులో పెయింట్ వేస్తుండగా భవనం పైనుంచి ప్రమాదవశాత్తు శనివారం కిందపడి మృతి చెందాడు తోటి భవన కార్మికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా పోచారం ఐటీ కారిడాల్ పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు

## హనుమాన్ టెంపుల్‌లో నూతన రూమ్ నిర్మాణం..

### దాతలు ముందుకు రావాలని భక్తుల కోరిక..

**జమ్మికుంట :** జమ్మికుంట పట్టణంలోని గణేష్ నగర్ హనుమాన్ టెంపుల్×లో భక్తుల సౌకర్యార్థం కొత్త రూమ్ నిర్మాణం చేపడుతున్నారు. ఆలయ కమిటీ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, ప్రతి సంవత్సరం జరిగే సామూహిక గణేష్ నవరాత్రులు మరియు దుర్గామాత నవరాత్రుల వేడుకల సమయంలో భక్తులకు, పూజా సామాగ్రి నిల్వకు స్థలం సరిపోవడం లేదు. ఈ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఆలయ ప్రాంగణంలో నూతన గది కట్టే పనులు ప్రారంభించారు. ఈ నిర్మాణ పనులతో పాటు ఆలయ అభివృద్ధి కొరకు కూడా నిధులు అవసరం ఉన్నాయి. కావున దాతలు, భక్తులు, స్థానికులు ముందుకు వచ్చి గుడి అభివృద్ధికి విరాళాలు అందించాలని గణేష్ నగర్ భక్తులు కోరుకుంటున్నారు.

## కొండగట్టు గౌడ నిత్యాన్నధాన సత్రం ట్రస్ట్ ఆద్వర్యంలో ఏ ఎస్ ఐకి సత్కారం

**చొప్పదండి :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు పుణ్య క్షేత్రంలో విధులు నిర్వహిస్తున్న కొండగట్టు ఓట్ పోస్ట్ ఇంచార్జ్ ఏ ఎస్ ఐ చిలుక శ్రీనివాస్ ను సేవా గుణం గుర్తించి గౌడ ప్రభంజనం సేవా చారిటబుల్ ట్రస్ట్ గౌండ్ల ఆడబిడ్డ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి గౌడ నిత్యాన్నధాన సత్రం ఫౌండర్ అండ్ చైర్మన్ మంద వేణుగోపాల్ గౌడ్, ట్రస్ట్ జాయింట్ సెక్రటరీ కోల రాజేశం గౌడ్, గౌడ ఐక్యసాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు తాళ్ళపెల్లి లింగయ్య గౌడ్ లు శనివారం సత్కరించారు.వివరాల్లోకి వెలితే ఆరెపల్లికి చెందిన గౌడ కుటుంబం గుర్రం తిరుపతి గౌడ్ లక్ష్మి అనే దంపతులు గత మూడు సంవత్సరాలనుండి ఆర్థిక పరిస్థితి బాగా లేక కొండగట్టు ఆంజనేయ స్వామి సన్నిధిలో బిక్షాటన చేస్తూ జీవిస్తున్నారు. వారి కుమారుడు రాజేష్ తంగళ్ళపెల్లి గ్రామంలో 10 వ తరగతి చదువుతూ మధ్యలో మానేసి వచ్చి కొండగట్టులో తన తల్లి తండ్రులతో ఉంటు పలు దుకాణాలలో పని చేస్తు ఉంటున్నాడు. వారి పరిస్థితి తెలుసుకొని ఏ ఎస్ ఐ చిలుక శ్రీనివాస్ తంగళ్ళ పెల్లి హైస్కూల్ నుండి రాజేష్ కు సంబందించిన సర్టిఫికెట్లు తెప్పించి ఆరెపెల్లిలోని ప్రభుత్వ హైస్కూల్ లో అడ్మీషన్ ఇప్పించారు. పదవ తరగతి ఉత్తీర్ణత సాధించగా కరీంనగర్ జిల్లా కేంద్రంలోని సైన్స్ కాలేజీలో ఇంటర్మీడియట్ లో అడ్మీషన్ ఇప్పించి రాజేష్ గౌడ్ అనే అబ్బాయికి మూడు జతల డ్రెస్ లు వేయి రూపాయలు నగదు ఖర్చులకు ఇచ్చి ఏ ఎస్ ఐ చిలుక శ్రీనివాస్ ప్రోత్సహించి తన సేవా దృక్పథం చాటుకున్నందుకు సత్కరించి అభినందించడం జరిగిందని గౌడ నిత్యాన్నధాన సత్రం ఫౌండర్ అండ్ చైర్మన్ మంద వేణుగోపాల్ గౌడ్ తెలిపారు..


## మోకాలి చికిత్స కోసం రూ.75 వేల ఎల్ ఓ సి అందజేత

**కమాన్ పూర్ (ముత్తారం )** తెలంగాణ రాష్ట్ర ఐటీ ి పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా ముత్తారం మండల కేంద్రానికి చెందిన గుర్రం వరలక్ష్మి కి రూ.75,000 ఎల్ వో సి మంజూరు చేయించారు.గుర్రం వరలక్ష్మి కిమోకాలి చికిత్స కోసం నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరగా, వెంటనే స్పందించి సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.75 వేల ఎల్ ఓ సి మంజూరు చేయించారు.మంజూరైన ఎల్ ఓ సి పత్రాన్ని మంత్రి సహాయకులు హైదరాబాద్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో గుర్రం వరలక్ష్మి కుటుంబ సభ్యులకు అందించారు.

## మద్యం ధరల పెంపు

**హైద్రాబాద్ :** మద్యం ధరలు పెంచేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైంది. బడ్జెట్, మిడ్-రేంజ్, ప్రీమియం సహా అన్ని రకాల బ్రాండ్ల ధరలను పెంచేందుకు కసరత్తు చేస్తోంది. దీనిపై ఏర్పాటు చేసిన సబ్-కమిటీ, సవరించిన ఎంఆర్పీ ధరలతో కూడిన నివేదికను గురువారం ప్రభుత్వానికి సమర్పించింది. ఈ నివేదికను పరిశీలించిన తర్వాత ఎక్సైజ్ శాఖ తుది నిర్ణయం తీసుకోనుంది. ఆగస్టు 15 తర్వాత ఎప్పుడైనా కొత్త ధరలు అమల్లోకి వచ్చే అవకాశం ఉందని అధికార వర్గాలు అంచనా వేస్తున్నాయి.రాష్ట్రంలో చివరిసారిగా 2022-23 ఆర్థిక సంవత్సరంలో మద్యం ధరలను సవరించారు. నిబంధనల ప్రకారం ప్రతి రెండేళ్లకోసారి ధరలను సమీక్షించాల్సి ఉన్నప్పటికీ, గత మూడేళ్లుగా పెంపుదల లేకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నామని మద్యం తయారీ సంస్థలు (డిస్టిలరీలు) ప్రభుత్వానికి విన్నవించాయి. ముడిసరుకుల ధరలు, రవాణా ఛార్జీలు, సిబ్బంది జీతాలు, పన్నుల భారం గణనీయంగా పెరిగిందని వారు తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం 'ధరల నిర్ణయ కమిటీ'ని ఏర్పాటు చేసి, డిస్టిలరీల ప్రతినిధులతో చర్చలు జరిపింది. పెరిగిన వ్యయాన్ని పరిగణనలోకి తీసుకుని కమిటీ ఈ నివేదికను రూపొందించింది.ప్రస్తుత పరిస్థితుల్లో 10 నుంచి 15 శాతం వరకు ధరలు పెంచాలని డిస్టిలరీలు డిమాండ్ చేస్తున్నాయి. అయితే, ధరల పెంపు విషయంలో ప్రభుత్వం ఆచితూచి వ్యవహరిస్తోంది. మద్యం ధరలను భారీగా పెంచితే, పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కర్ణాటకల నుంచి మద్యం అక్రమ రవాణా పెరిగే ప్రమాదం ఉందని ప్రభుత్వం భావిస్తోంది. దీనివల్ల రాష్ట్ర ఆదాయానికి గండి పడుతుంది. అందుకే, పొరుగు రాష్ట్రాల్లోని ధరలతో పోల్చి చూసిన తర్వాతే పెంపుదల శాతాన్ని ఖరారు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. సబ్-కమిటీ నివేదికను క్షుణ్ణంగా పరిశీలించి, త్వరలోనే ప్రభుత్వం తుది నిర్ణయాన్ని ప్రకటించనుంది.

## బోనాల పండుగ మద్యం అమ్మకాలపై నిఘా



**హైద్రాబాద్ :** బోనాల పండుగ సందర్భంగా మందుబాబులకు పోలీసులు బ్యాడ్ న్యూస్ చెప్పారు. పండుగ వేడుకలు ప్రశాంతంగా జరగాలనే ఉద్దేశంతో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా నగరంలో మద్యం అమ్మకాలపై ఆంక్షలు విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆగస్టు 9న జరగనున్న బోనాల ఉత్సవాల నేపథ్యంలో హైదరాబాద్, సైబరాబాద్, ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ల పరిధిలో నిర్దేశిత సమయాల్లో వైన్ షాపులు, కల్లు దుకాణాలు, బార్లను మూసివేయనున్నారు.హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం నగరంలో జోన్ల వారీగా ఆంక్షలు అమలులో ఉంటాయి. ముఖ్యంగా చార్మినార్ జోన్‌లో ఆగస్టు 9 ఉదయం 10 గంటల నుంచి ఆగస్టు 11 ఉదయం 10 గంటల వరకు (48 గంటలు) మద్యం దుకాణాలు, రెస్టారెంట్లకు అనుబంధంగా ఉన్న బార్‌లు పూర్తిగా మూసివేయనున్నారు. రాజేంద్రనగర్, గోల్కొండ జోన్లలో ఆగస్టు 9 ఉదయం 10 గంటల నుంచి మరుసటి రోజు (ఆగస్టు 10) ఉదయం 10 గంటల వరకు ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయి. అయితే, స్టార్ హోటళ్లు, రిజిస్టర్డ్ క్లబ్బుల్లోని బార్లకు ఈ నిబంధనల నుంచి మినహాయింపు ఇచ్చారు.సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని కూకట్‌పల్లి, అల్లాపూర్, రాయదుర్గం, జీడిమెట్ల, మేడ్చల్, చందానగర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఆదివారం ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మద్యం అమ్మకాలు నిలిపివేయాలని పోలీస్ కమిషనర్ ఆదేశించారు. ఇక, ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆగస్టు 9 ఉదయం 10 గంటల నుంచి ఆగస్టు 10 ఉదయం 6 గంటల వరకు మద్యం దుకాణాలు మూసివేయనున్నారు.బోనాల పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు మూడు కమిషనరేట్ల పోలీసులు స్పష్టం చేశారు. పండుగ వేళ వేల సంఖ్యలో భక్తులు, ప్రజలు రోడ్లపైకి వస్తారని, వారి భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ ఆంక్షలు విధించామని తెలిపారు. ప్రజలు నిబంధనలు పాటించి, పోలీసులకు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# మెట్రో, ఆర్టీసీ బస్సు కామన్ పాస్




**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో ప్రజా రవాణా వ్యవస్థను ఒకే తాటిపైకి తెచ్చేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, హైదరాబాద్ మెట్రో రైల్ కీలక ముందడుగు వేశాయి. ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించి, వారి ప్రయాణాన్ని మరింత సులభతరం చేసేందుకు కామన్ పాస్ విధానాన్ని అమలులోకి తీసుకురావాలని నిర్ణయించాయి. ఈ నిర్ణయం హైదరాబాద్ నగర రవాణా రంగంలో ఒక విప్లవాత్మక మార్పుగా నిలవనుంది. ఇప్పటి వరకు ఆర్టీసీ బస్సులకు, మెట్రో రైళ్లకు వేర్వేరుగా టికెట్లు లేదా పాస్‌లు తీసుకోవాల్సిన వచ్చేది. కానీ రాబోయే రోజుల్లో ఒకే పాస్‌తో మెట్రో రైళ్లు, నగరంలోని వివిధ రకాల ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించవచ్చు. అంతేకాకుండా, మెట్రో స్టేషన్ల నుంచి గమ్య స్థానాలకు చేరుకోవడానికి ఆర్టీసీ ఉపయోగించుకునే వెసులుబాటు కల్పించనున్నారు.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశాల మేరకు రవాణా శాఖ అధికారులు ఈ కార్యాచరణను వేగవంతం చేశారు. ఇటీవల బస్ భవన్‌లో ఆర్టీసీ, హెచ్ఎంఆర్ఎల్, ఎల్ అండ టీ మెట్రో అధికారులు సమావేశమై దీనిపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ కామన్ పాస్ విధానం వెనుక ప్రధానంగా మూడు లక్ష్యాలు ఉన్నాయి. ప్రయాణికులు ఆర్టీసీ బస్ దిగి మెట్రో ఎక్కేటప్పుడు లేదా మెట్రో నుంచి బస్‌కు మారేటప్పుడు పదే పదే టికెట్లు తీసుకోవాల్సి అవసరం ఉండదు. వేర్వరుగా పాస్‌లు తీసుకోవడం కంటే ఒకే పాస్ ఉండం వల్ల ప్రయాణికులకు ఛార్జీల భారం తగ్గుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం నగరంలో ప్రతి రోజూ 22 లక్షల మంది బస్సుల్లో4.7 లక్షల మంది మెట్రోలో ప్రయాణిస్తున్నారు. ఉమ్మడి పాస్‌లు వస్తే సంఖ్య మరింత పెరగవచ్చు. ప్రస్తుతానికి దీనిపై ప్రాథమిక నిర్ణయం తీసుకున్నారు. ఉమ్మడి పాస్‌ల ఛార్జీల నిర్ధారణ, పాస్‌ల రూపకల్పనపై మెట్రో అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ వారంలోనే ఊజటం ప్రతిపాదించిన ఉమ్మడి మొబైల్ యాప్ గురించి, ఛార్జీల గురించి మరోసారి సమావేశం కానున్నారు. ఈ సమావేశంలో ధరలపై స్పష్టత వచ్చిన వెంటనే ఈ పాస్‌లను ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురానున్నారు. ప్రస్తుతం ఆర్టీసీలో ఉన్న డైలీ, మంత్లీ పాస్‌లనే మెట్రోకు కూడా వర్తింపజేసేలా అధికారులు ప్లాన్ చేస్తున్నారు. అదనంగా ఇప్పటి వరకు లేని వీక్లీ పాస్ సౌకర్యాన్ని కూడా కొత్తగా ప్రవేశపెట్టనున్నారు. ప్రస్తుతం ఆర్డినరీ బస్‌లకు నెలకు 1600, మెట్రో ఎక్స్‌ప్రెస్‌కు నెలకు 1800, మెట్రో డీలక్స్‌కు 2200, డైలీ పాస్ 150 రూపాయలుగా వసూలు చేస్తున్నారు. కామన్ పాస్ విధానం వస్తే, మెట్రోరైళ్లతోపాటు ఈ మూడు రకాల బస్‌లలోనూ ఒకే పాస్‌తో ప్రయాణించవచ్చు. అయితే మెట్రో రైళ్లకు మాత్రమే పరిమితమయ్యేలా డైలీ, వీక్లీ, మంత్లీ పాస్‌లను కూడా ప్రత్యేకంగా తీసుకురానున్నారు.

### హైడ్రాలో 150 ఉద్యోగాలకు వేలల్లో అభ్యర్థులు..

# సరూర్‌నగర్ స్టేడియంలో తోపులాట..



**హైద్రాబాద్ :** హైదరాబాద్‌లో కొద్దిపాటి ప్రభుత్వ ఉద్యోగాల కోసం నిరుద్యోగులు ఏ స్థాయిలో ఎదురుచూస్తున్నారో చెప్పేందుకు సరూర్‌నగర్ స్టేడియంలో జరిగిన ఘటనే నిదర్శనం. 'హైడ్రా' ప్రకటించిన 150 పోస్టుల కోసం వేలాది మంది యువత తరలిరావడంతో తీవ్ర తోపులాట చోటుచేసుకుంది. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. వివరాల్లోకి వెళితే.. హైడ్రా విభాగంలో 100 డీఆర్ఎఫ్ అసిస్టెంట్లు, 50 హెవీ వెహికల్ డ్రైవర్ల పోస్టుల భర్తీకి అధికారులు ప్రకటన విడుదల చేశారు. దీని కోసం ఆగస్టు 8, 9 తేదీల్లో సరూర్‌నగర్ స్టేడియంలో ఉదయం 5 గంటల నుంచి ఫిజికల్ ఈవెంట్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 800 మీటర్ల పరుగు, 100 మీటర్ల స్ప్రింట్, లాంగ్ జంప్, షాట్‌పుట్ వంటి ఈవెంట్లలో అర్హత సాధించాలని సూచించారు. అయితే, ప్రకటించిన పోస్టుల కంటే కొన్ని వందల రెట్లు ఎక్కువగా నిరుద్యోగులు ఇవాళ తెల్లవారుజామునకే స్టేడియం వద్దకు చేరుకున్నారు. లోపలికి వెళ్లే క్రమంలో ఒకరినొకరు తోసుకోవడంతో పరిస్థితి అదుపుతప్పింది. ఈ క్రమంలో జరిగిన తోపులాటతో కొద్దిసేపు గందరగోళం నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే రంగ ప్రవేశం చేసి, గుంపును చెదరగొట్టి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఈ తోపులాటకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కేవలం 150 ఉద్యోగాలకే ఈ స్థాయిలో పోటీ ఉందంటే రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రతను అర్థం చేసుకోవచ్చని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

**హైకోర్టు మళ్లీ చివాట్లు**

హైదరాబాద్ నగరాన్ని వరద ముప్పు నుంచి కాపాడటానికి, చెరువులను ఆక్రమణదారుల నుంచి విముక్తి చేయడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో 'హైడ్రా' (ఊజఆఖీం) వ్యవస్థను ఏర్పాటు చేసింది. రంగంలోకి దిగిన తొలి రోజుల్లోనే అనేక అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేస్తూ సంచలనం సృష్టించిన ఈ సంస్థ, ప్రస్తుతం ఒక కీలకమైన న్యాయపోరాటాన్ని ఎదుర్కొంటోంది. సల్కం చెరువు పరిధిలోని ఆక్రమణలపై చర్యలు తీసుకోవడంలో జాప్యం జరగడంతో తెలంగాణ హైకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ ఉన్నతాధికారులకు నోటీసులు జారీ చేసింది.నగరంలోని సల్కం చెరువు ఫుల్ ట్యాంక్ లెవల్ (ఈఌఌ), బఫర్ జోన్ పరిధిలో శాశ్వత నిర్మాణాలు వెలిశాయనేది ప్రధాన వివాదం. ఎంఐఎం అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీకి చెందిన విద్యాసంస్థలు ఇక్కడ అక్రమంగా భవనాలు నిర్మించాయని పిటిషనర్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. శాటిలైట్ చిత్రాలు, రెవెన్యూ రికార్డులను ఆధారంగా చూపుతూ, ఈ ఆక్రమణల వల్ల వర్షాకాలంలో సమీప ప్రాంతాలన్నీ జలమయమవుతున్నాయని వాదించారు. చెరువు ఉనికికే ప్రమాదం ఏర్పడినప్పటికీ, సంబంధిత యంత్రాంగం ఉపేక్ష వహిస్తోందని కోర్టులో పేర్కొన్నారు.గతంలోనే ఈ అంశంపై విచారణ జరిపిన ధర్మాసనం, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలిచ్చింది. అయితే ఆదేశాలు వెలువడి నెలలు గడుస్తున్నా క్షేత్రస్థాయిలో ఎలాంటి చర్యలు తీసుకోకపోవడాన్ని హైకోర్టు తీవ్రంగా పరిగణించింది. న్యాయస్థాన ఉత్తర్వులను అమలు చేయకపోవడాన్ని కోర్టు ధిక్కరణగా భావిస్తూ, హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌తో పాటు పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, రెవెన్యూ, నీటిపారుదల, విద్యాశాఖల ఉన్నతాధికారులకు నోటీసులు జారీ చేసింది.ఈ వ్యవహారంలో బాధ్యులైన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు తమ సమాధానాలను కౌంటర్ అఫిడవిట్ రూపంలో దాఖలు చేయాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. తదుపరి విచారణను ఈ నెల 11వ తేదీకి వాయిదా వేసింది. అధికారులు ఇచ్చే వివరణ సంతృప్తికరంగా లేకపోతే, కోర్టు ధిక్కరణ చట్టం-1971 ప్రకారం సివిల్ లేదా క్రిమినల్ చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించింది.హైడ్రా ప్రారంభమైనప్పటి నుంచి అనేక ప్రాంతాల్లో సామాన్యుల ఇళ్లు, చిన్న తరహా వ్యాపార సముదాయాలపై బుల్డోజర్లు నడిచాయనే విమర్శలు ఉన్నాయి. అయితే రాజకీయ ప్రాబల్యం, పలుకుబడి ఉన్న బడా సంస్థలు, విద్యాసంస్థల జోలికి వెళ్లేసరికి ప్రభుత్వం వెనకడుగు వేస్తోందని, ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తోందని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. చట్టం ముందు అందరూ సమానులేనని నిరూపించుకోవాల్సిన బాధ్యత ఇప్పుడు యంత్రాంగంపై పడింది.హైకోర్టు తీసుకున్న ఈ కఠిన నిర్ణయం తెలంగాణ పరిపాలనా వర్గాల్లో పెద్ద ఎత్తున ప్రకంపనలు సృష్టిస్తోంది. ఇప్పటికే హైడ్రా బాధ్యతల నుంచి రంగనాథ్ ను తప్పించాలని హైకోర్టు ఆదేశించింది. ఇప్పుడు మరింత కఠిన ఆదేశాలిచ్చింది. తన విశ్వసనీయతను నిలబెట్టుకోవాలంటే ఈ న్యాయపరమైన సవాలును హైడ్రా ఎలా ఎదుర్కొంటుంది? విపక్షాల ఆరోపణలకు చెక్ పెడుతూ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటుందా లేదా అనేది వేచి చూడాల్సి ఉంది.

# న్యాయం చేయకపోతే సూసైడ్...

### జీవితాన్ని మార్చేసినా ఒక్క పోస్ట్...

**తిరుపతి :** సోషల్ మీడియాలో నాటి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్ట్ పెట్టినందుకు తనను కిడ్నాప్ చేసి భూమన కరుణాకర్ రెడ్డి, ఆయన కుమారుడు అనుచరులు కిడ్నాప్ చేసి చితకబాదారని రాజంపేటకు చెందిన మణి అనే బాధితుడు ప్రెస్‌మీట్ పెట్టాడు. నేటి ఈ కేసులో తనకు న్యాయం జరగలేదని అన్నారు. కూటమి ప్రభుత్వం న్యాయం చేయకపోతే జగన్ ఇంటి ముందే ఆత్మహత్య చేసుకోవాల్సి ఉంటుందని ప్రకటించారు. బాధితుడు పత్తిమణి తెలిపిన వివరాలు ప్రకారం 2023 జూన్11న ఈ ఘటన జరిగింది. అప్పట్లో అధికార పార్టీలో ఉన్న భూమన కరుణాకర్ రెడ్డి కుమారుడు అభినయ్ రెడ్డి సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. నారా లోకేష్, పవన్ కల్యాణ్‌ను తిరుపతిలో అడుగు పెట్టనివ్వబోమని వార్నింగ్ ఇచ్చారు. దీనికి స్పందించిన రాజంపేటకు చెందిన పత్తిమణి... రియాక్ట్ అయ్యాడు. ఇది రాచరిక పాలన కాదు, ప్రజాస్వామ్యం. ఎవరైనా ఎక్కడికైనా వెళ్లవచ్చు. అని కామెంట్ చేశాడు. ఈ చిన్న వ్యాఖ్యే జీవితాన్ని మార్చేసిందని అంటున్నారు. రాజంపేటలోని ఓ హోటల్‌లో టీ తాగుతున్న తనను భూమన అనుచరులు సుమారు 14 మంది మాటువేసి పట్టుకున్నారని చెప్పాడు. కళ్లల్లో కారం కొట్టి, ఇనుప రాడ్లతో విచక్షణారితంగా చితకబాది, కారులో కిడ్నాప్ చేసి తీసుకెళ్లారని వివరించాడు. 2023 జూన్ 11 ఆదివారం మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 3 గంటల మధ్య జరిగినట్టు బాధితుడు చెబుతున్నాడు. తనను తీసుకెళ్లి ఓబులవారిపల్లి ప్రాంతానికి తీసుకెళ్లారని పేర్కొన్నారు. కేవలం రాజకీయ భిన్నాభిప్రాయాన్ని వ్యక్తం చేసినందుకే ఈ దాడి జరిగినట్టు బాధితుడు పేర్కొన్నారు. " మా గురించి కామెంట్ పెట్టడానికి నీకు ఎంత ధైర్యం' అంటూ కులం పేరుతో దూషిస్తూ తన ప్రాణాలు తీయడానికి ప్రయత్నించారని పత్తిమణి ఆవేదన వ్యక్తం చేశారు. కిడ్నాప్ చేసిన తర్వాత నిందితులు భూమన కరుణాకర్ రెడ్డికి వీడియో కాల్ చేశారని, ఆ కాల్‌లో పత్తిమణి రక్తసిక్తమైన స్థితిని చూపించారని బాధితుడు వివరించాడు. ' వీడి నాలుక కదా మాట్లాడింది, ఆ నాలుక కోసేయండి, చంపేసి శేషాచలం అడవుల్లో పడేయండి" అని భూమన కరుణాకర్ రెడ్డి ఆదేశించినట్టు మణి ఆరోపించారు. వారు చేసిన దాడిలో తన ముక్కు పూర్తిగా దెబ్బతిందని, ప్రస్తుతం ముక్కుతో గాలి పీల్చుకోలేే స్థితిలో ఉన్నానని, ఐదు నిమిషాలు మాట్లాడితే ఆయాసం వస్తుందని, కన్ను కూడా దెబ్బతిన ఆపరేషన్ చేయంచుకున్నానని ఆయన తెలిపారు. బాధితుడు చావుబతుకుల మధ్య ఆసుపత్రిలో ఉంటే, అప్పటి రాజంపేట డీఎస్పీ చైతన్య నిందితులను సహకరించారని మణి ఆరోపించారు. నిందితులపై బలహీనమైన సెక్షన్లు పెట్టి 41o నోటీసులతో వదిలేశారని, పైగా బాధితుడైన తనపైనే రిటర్న్ కేసులు పెట్టించారని ఆయన వాపోయారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారినప్పటికీ తనకు ఇంకా బెదిరింపులు వస్తున్నాయని మణి ఆవేదన వ్యక్తం చేశారు. కేసు ఉపసంహరించుకోవాలని, లేదంటే చంపేస్తాని సుధాకర్, చైతన్య యాదవ్ వంటి వారు తన ఇంటికి వచ్చి బెదిరిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. 2023 నాటి కిడ్నాప్ కేసును తిరిగి ఓపెన్ చేసి పునర్విచారణ చేయాలని డిమాండ్ చేశారు.



# ఆసుపత్రి పాలైన అవికా గోర్

## 104 డిగ్రీల జ్వరంలోనూ షూటింగ్ చేసిన 'చిన్నారి పెళ్లికూతురు'

టెలివిజన్ ప్రేక్షకులను ఎంతగానో అలరించిన 'బాలికా వధు' (చిన్నారి పెళ్లికూతురు) ఫేమ్ అవికా గోర్ ప్రస్తుతం అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరారు. గత కొన్ని రోజులుగా తీవ్రమైన జ్వరంతో బాధపడుతున్న ఆమెకు వైద్య పరీక్షలు నిర్వహించగా డెంగ్యూ పాజిటివ్‌గా తేలింది. ప్రస్తుతం ఆమె ముంబైలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అవికా గోర్ భర్త మిలింద్ చంద్వానీ సోషల్ మీడియా వేదికగా ఆమె ఆరోగ్య పరిస్థితిని వెల్లడించారు. గత ఐదు రోజులుగా ఆమె ఏకంగా 104 డిగ్రీల జ్వరంతో బాధపడుతున్నప్పటికీ, షూటింగ్‌కు ఎలాంటి అంతరాయం కలగకూడదనే ఉద్దేశంతో తన వృత్తిపై ఉన్న అంకితభావాన్ని చాటుకున్నారు. నిర్మాతలకు నష్టం జరగకూడదనే ఆలోచనతో ఆమె తీవ్ర అనారోగ్యంలోనూ షూటింగ్‌లలో పాల్గొనడమే కాకుండా, ఒక యాడ్ షూట్ కోసం ఢిల్లీకి కూడా ప్రయాణించారు. అయితే నీరసం మరియు జ్వరం మరింత పెరగడంతో ఆసుపత్రిలో చేరాల్సి వచ్చింది. ఆసక్తికరమైన విషయమేమిటంటే, ఆమె నటించిన సరికొత్త హిందీ మ్యూజిక్ ఆల్బమ్ 'బుఖార్' (జ్వరం) విడుదలైన రోజే ఆమె నిజంగానే జ్వరంతో ఆసుపత్రిపాలవడం గమనార్హం. ఆసుపత్రి మంచంపై నుంచే తన పాట విడుదలైన విషయాన్ని అభిమానులతో పంచుకున్న ఆమె, తన ప్లేట్‌లెట్ కౌంట్ తగ్గుతోందని, డెంగ్యూ ప్రభావం చాలా తీవ్రంగా ఉందని పేర్కొంటూ విక్టరీ సింబల్ చూపించారు. బాలనటిగా కెరీర్ ప్రారంభించి దేశవ్యాప్తంగా అపారమైన గుర్తింపు తెచ్చుకున్న అవికా గోర్ త్వరగా కోలుకోవాలని ఆమె అభిమానులు, సినీ ప్రముఖులు ఆకాంక్షిస్తున్నారు.



# కొరియన్ కనకరాజు'.. ఫస్ట్‌డే కలెక్షన్స్ ఎంతంటే..

చాలా రోజుల తర్వాత మెగాహీరో వరుణ్ తేజ్ డీసెంట్ హిట్ కొట్టాడు. ఆయన హీరోగా నటించిన తాజా చిత్రం 'కొరియన్ కనకరాజు'. నిన్న(ఆగస్ట్ 7) ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రానికి..తొలి రోజు మిశ్రమ స్పందన లభించింది. కథగా చూస్తే ఈ హారర్ కామెడీ రొటీన్ అయినప్పటికీ.. కామెడీ సీన్లు వర్కౌట్ అయ్యాయని పలు వెబ్‌సైట్లు తమ రివ్యూల్లో పేర్కొన్నాయి. అయితే టాక్‌తో సంబంధం లేకుండా తొలి రోజు ఈ చిత్రం భారీ వసూళ్లనే సాధించింది. మొదటి రోజు ప్రపంచ వ్యాప్తంగా రూ. 10.20 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించిన మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ మధ్యకాలంలో వరుణ్ నటించిన చిత్రాలేవి ఫస్ట్‌డే ఈ స్థాయిలో కలెక్షన్స్ రాబట్టలేదనే చెప్పాలి. మేర్లపాక గాంధీ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో రితికా నాయర్ హీరోయిన్‌గా నటించింది. సత్య, సునీల్ ఇతర కీలక పాత్రలు పోషించారు. తమన్ సంగీతం అందించాడు.

# రవితేజ 'ఇరుముడి' ట్రైలర్‌కు ముహూర్తం ఫిక్స్..

## భీమవరంలో గ్రాండ్‌గా రిలీజ్!




మాస్ మహారాజా రవితేజ కథానాయకుడిగా తెరకెక్కుతున్న తాజా చిత్రం 'ఇరుముడి'. 'నిన్ను కోరి', 'టక్ జగదీష్' వంటి చిత్రాలతో తనదైన గుర్తింపు తెచ్చుకున్న శివ నిర్వాణ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంపై ఇప్పటికే ప్రేక్షకుల్లో మంచి ఆసక్తి నెలకొంది. ఇప్పటివరకు సినిమాకు సంబంధించి విడుదలైన పోస్టర్లు, గ్లింప్స్, ఇతర ప్రచార చిత్రాలు ప్రేక్షకుల నుంచి పాజిటివ్ రెస్పాన్స్‌ను అందుకున్నాయి. ముఖ్యంగా కుటుంబ కథాంశానికి భక్తి అంశాలను జోడించి సినిమాను రూపొందిస్తున్నట్లు తెలుస్తుండటంతో 'ఇరుముడి'పై అంచనాలు మరింత పెరిగాయి. ఇప్పటివరకు వచ్చిన ప్రమోషనల్ కంటెంట్‌తో సినిమాపై బజ్ క్రియేట్ చేసిన మేకర్స్.. ఇప్పుడు అతిపెద్ద ప్రమోషనల్ అప్‌డేట్‌కు సిద్ధమయ్యారు. అదే 'ఇరుముడి' థియేట్రికల్ ట్రైలర్. తాజా సమాచారం ప్రకారం ఆగస్టు 12న 'ఇరుముడి' ట్రైలర్‌ను విడుదల చేయనున్నారు. భీమవరంలోని ఓ ప్రైవేట్ కాలేజీలో ఈ ట్రైలర్ లాంచ్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ కార్యక్రమానికి చిత్ర బృందంతో పాటు అభిమానులు, సినీ ప్రేక్షకులు భారీగా హాజరయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే 'ఇరుముడి' నుంచి వచ్చిన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై పాజిటివ్ వైబ్స్‌ను తీసుకొచ్చింది. దీంతో ట్రైలర్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. కుటుంబ భావోద్వేగాలు, భక్తి అంశాలతో పాటు రవితేజకు సంబంధించిన మాస్ ఎలివేషన్స్‌ను ట్రైలర్‌లో ఎలా చూపించారనేది ఆసక్తికరంగా మారింది. ట్రైలర్ కూడా ప్రేక్షకులను మెప్పిస్తే సినిమా విడుదలకు ముందే హైప్ మరింత పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా రవితేజను శివ నిర్వాణ ఏ తరహా పాత్రలో చూపించారనే విషయం ట్రైలర్ ద్వారా స్పష్టత వచ్చే అవకాశం ఉందని అభిమానులు భావిస్తున్నారు. ఈ సినిమాలో రవితేజ సరసన ప్రియా భవానీ శంకర్ కథానాయికగా నటిస్తున్నారు. రవితేజ కుమార్తె పాత్రలో బేబీ నక్షత్ర కనిపించనుంది. కుటుంబ బంధాలు, భావోద్వేగాలకు ప్రాధాన్యత ఉన్న కథలో ఈ తండ్రీకూతుళ్ల బంధం కీలకంగా ఉండబోతున్నట్లు తెలుస్తోంది.మాస్ మహారాజా ఇమేజ్‌కు భిన్నంగా కుటుంబ భావోద్వేగాలను, భక్తి అంశాలను కలగలిపి శివ నిర్వాణ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నట్లు సమాచారం. దీంతో 'ఇరుముడి' రవితేజ కెరీర్‌లో మరో విభిన్నమైన సినిమాగా నిలుస్తుందా అన్న ఆసక్తి నెలకొంది. కాగా 'ఇరుముడి' ఆగస్టు 21న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. రిలీజ్‌కు కేవలం కొద్ది రోజుల ముందు ఆగస్టు 12న ట్రైలర్‌ను విడుదల చేయడం ద్వారా ప్రమోషన్స్‌ను మరింత వేగవంతం చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

# నాని--సుజీత్ 'బ్లడీ రోమియో'లో హీరోయిన్‌గా లెనిన్ బ్యూటీ



**మరో క్రేజీ ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్?**

టాలీవుడ్‌లో వరుస విజయాలతో దూసుకుపోతున్న నేచురల్ స్టార్ నాని ప్రస్తుతం శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కుతున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'ది ప్యారడైజ్'తో బిజీగా ఉన్నారు. ఈ సినిమా పూర్తయిన వెంటనే సెన్సేషనల్ డైరెక్టర్ సుజీత్‌తో కలిసి ఓ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో నటించనున్నారు. ఇప్పటికే 'ఓజీ'తో తన మార్క్ చూపించిన సుజీత్ దర్శకత్వంలో నాని హీరోగా నటిస్తుండటంతో ఈ ప్రాజెక్టుపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాకు 'బ్లడీ రోమియో' అనే విభిన్నమైన టైటిల్‌ను ఖరారు చేసినట్లు సమాచారం. గ్యాంగ్‌స్టర్ నేపథ్యంలో సాగే యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కనున్న ఈ చిత్రం అక్టోబర్ నుంచి షూటింగ్ ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. నిహారిక ఎంటర్‌టైన్మెంట్స్ సంస్థ ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మించనుంది. ఇప్పటివరకు ఈ సినిమాలో నాని సరసన ఎవరు హీరోయిన్‌గా నటించనున్నారనే అంశంపై సినీ వర్గాల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. తాజాగా వినిపిస్తున్న సమాచారం ప్రకారం యంగ్ అండ్ గ్లామరస్ హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సేను ఈ ప్రాజెక్ట్ కోసం సంప్రదించినట్లు తెలుస్తోంది. దర్శకుడు సుజీత్, నిర్మాతలు ఇప్పటికే భాగ్యశ్రీతో చర్చలు జరిపినట్లు, కథతో పాటు తన పాత్ర నచ్చడంతో ఆమె కూడా ఈ సినిమాకు సూత్రప్రాయంగా అంగీకారం తెలిపినట్లు ఫిలింనగర్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే ఈ విషయంపై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. మోడలింగ్ రంగం నుంచి సినిమాల్లోకి వచ్చిన భాగ్యశ్రీ బోర్సే.. మాస్ మహారాజా రవితేజ సరసన 'మిస్టర్ బచ్చన్' సినిమాతో టాలీవుడ్‌కు పరిచయమయ్యారు. తొలి సినిమాతోనే తన స్క్రీన్ ప్రెజెన్స్, గ్లామర్‌తో పాటు నటనతోనూ ఆకట్టుకున్న ఆమెకు మంచి గుర్తింపు లభించింది. ఆ తర్వాత విజయ్ దేవరకొండ నటించిన 'కింగ్డమ్', రామ్ పోతినేని 'ఆంధ్ర కింగ్ తాలుకా' వంటి చిత్రాల్లో నటించి తన పరిధిని పెంచుకున్నారు.ఇక అక్కినేని అఖిల్ హీరోగా తెరకెక్కిన 'లెనిన్' సినిమాతో భాగ్యశ్రీ బోర్సేకు మరింత క్రేజ్ వచ్చింది. ఈ సినిమాలో ఆమె నటనకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన రావడంతో పాటు, సినిమా విజయం ఆమెకు వరుస అవకాశాలు తెచ్చిపెడుతోంది. ఒకవైపు వరుస విజయాలతో నాని మంచి ఫామ్‌లో ఉండగా.. మరోవైపు 'ఓజీ'తో సుజీత్‌పై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఈ ఇద్దరి కలయికలో 'బ్లడీ రోమియో' తెరకెక్కనుండటంతో సినిమాపై ఇప్పటి నుంచే ఆసక్తి నెలకొంది. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తున్నారన్న వార్త నిజమైతే నాని--భాగ్యశ్రీ జోడీకి ఇదొక కొత్త కాంబినేషన్ కానుంది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967